జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523


సంపుటి 7 సంచిక 171 | హైదరాబాద్, సెప్టెంబరు 03 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రాల్లో ..
## ఇలాంటి డబుల్ బెడ్రూం ఇండ్లు ఉన్నాయా?
### మంత్రి హరీశ్‌రావు



సంగారెడ్డి : రాష్ట్రంలోని కొంత మంది నాయకులు డబుల్ ఇంజిన్ అని మాట్లాడుతున్నారు.. అసలు డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రాల్లో ఇలాంటి డబుల్ బెడ్రూం ఇండ్లు ఉన్నాయా? అని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. కొల్లూరులో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.కొన్ని రాజకీయ పార్టీల జీవితమంతా ధర్నాలే అని ప్రతిపక్షాలను ఉద్దేశించి మంత్రి వ్యాఖ్యానించారు. పేద ప్రజలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. కానీ బీఆర్ఎస్ సర్కార్ మాత్రం పేదలను గుండెల్లో పెట్టి చూసుకుంటుందన్నారు. ఇవాళ ప్రతిపక్షాలు అనేక రకాల మాటలు చెప్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు యత్నిస్తున్నాయి. మీరు ఆలోచించండి.. ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి కార్యక్రమం తెచ్చింది కేసీఆర్ కాదా..? కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. బస్తీ దవఖానాల్లో పేద రోగులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నాం. ఉచితంగా మంచినీళ్లు అందిస్తున్నాం. గత ప్రభుత్వాల హయాంలో నల్లా బిల్లు కట్టకపోతే తెల్లారే సరికి కనెక్షన్ కట్ చేసేవారు. కేసీఆర్ హయాంలో మంచినీళ్లు అందించాం. (మిగతా 2లో..)

# ఆదిత్య ఎల్ 1 విజయవంతం



శ్రీహరికోట నుండి ఆదిత్య ఎల్ 1 నింగిలోకి దూసుకెళ్లింది.

శీహరికోట (తిరుపతి) : ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్ 1.. నిర్దేశిత కక్ష్యలోకి వెళ్లింది. పీఎస్ఎల్వీ సీ57 రాకెట్ ఆ శాటిలైట్‌ను మోసుకెళ్లింది. 125 రోజుల తర్వాత ఆదిత్య స్పేస్‌క్రాఫ్ట్ .. ఎల్ 1 పాయింట్‌కు చేరుకోనున్నది. విజయవంతంగా పీఎస్ఎల్వీ సీ57 నుంచి ఆదిత్య వేరుపడింది. దీంతో మిషన్ సక్సెస్ అయినట్లు ఈరోజు ఇస్రో ప్రకటించింది. 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్ 1 పాయింట్ దిశగా ఆదిత్య స్పేస్‌క్రాఫ్ట్ తన ప్రయాణాన్ని మొదలుపెట్టినట్లు ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. సుమారు 1.04 నిమిషాల తర్వాత రాకెట్ నుంచి వేరుపడిన ఆదిత్య ఎల్ 1 కక్ష్యలోకి చేరింది. ఉదయం 11.50 నిమిషాలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లిన విషయం తెలిసిందే. నిర్దేశిత కక్ష్యలోకి ఆదిత్య ప్రవేశించినట్లు ఇస్రో తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పేర్కొన్నది.

**నింగిలోకి దూసుకెళ్లిన ఆదిత్య–ఎల్ 1**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీహరికోట నుండి ఆదిత్య ఎల్ 1 నింగిలోకి దూసుకెళ్లింది. ఇవాళ ఉదయం 11.50 నిమిషాలకు ఆదిత్య ఎల్1 స్పేస్‌క్రాఫ్ట్‌తో రాకెట్ నింగిలోకి వెళ్లింది. లిఫ్ట్ ఆఫ్ నార్మల్‌గా సాగింది. సూర్యుడి అధ్యయనం కోసం ఆదిత్య ఎల్1 మిషన్‌ను ఇస్రో చేపట్టింది. భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్1 పాయింట్ వద్దకు ఆదిత్య వెళ్తోంది. అక్కడి చేరేందుకు ఆదిత్య ఎల్–1 ఉపగ్రహానికి దాదాపు 125 రోజుల సమయం పడుతుంది. అక్కడ నుంచి సూర్యుడిని ఆ స్పేస్‌క్రాఫ్ట్ స్టడీ చేయనున్నది. చంద్రయాన్–3 విజయం ఇచ్చిన జోష్‌తో భారత అంతరిక్ష సంస్థ సూర్యుడి సమీపంలో పరిశోధనలు నిర్వహించేందుకు సిద్ధమైంది. అందుకోసం ఆదిత్య–ఎల్1ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది. సూర్యుడి గురించి మరింతగా అర్థం చేసుకునేందుకు, దాని నుంచి ఎదురయ్యే ముప్పులను పసిగట్టేందుకు ఆదిత్య–ఎల్1 వంటి ప్రయోగాలు ఉపకరిస్తాయి. భూమిపై ఉన్న ప్రతిఒక్కరు సాంకేతికతపై ఆధారపడి ఉన్నారు. ఎలక్ట్రిక్ గ్రిడ్, ఇంటర్నెట్ గ్రిడ్, రోదసిలోని ఉపగ్రహాలు, వ్యోమనౌకలను సమర్థంగా రక్షించుకోవడానికి ఈ ప్రయోగం కీలకం కానుంది. ఈ భూమండలంపై సూర్యుడి ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి దోహదం చేస్తుంది.

## హర్షం వ్యక్తం చేసిన సీఎం కేసీఆర్



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శనివారం 'ఆదిత్య ఎల్1' ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయో గించడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో అంతరిక్ష పరిశోధనా రంగంలో మరో కీలక మైలురాయిని దాటింది అని సీఎం పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనా రంగంలో ప్రపంచానికి ఆదర్శంగా దేశ శాస్త్రవేత్తలు సాధిస్తున్న ప్రగతి, ప్రతి భారతీయుడు గర్వపడేలా చేసిందన్నారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్, శాస్త్రవేత్తలు, ఇతర సాంకేతిక సిబ్బందిని అభినందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

# వీడిన సస్పెన్స్..
## అక్కను చందనే చంపింది.. ఆమె ప్రియుడు సహకరించాడు..



కోరుట్ల: దీప్తి కేసులో అనుకున్నదే నిజమైంది. ముందు నుంచి అనుమానిస్తున్నట్టుగా దీప్తి చెల్లెలే హత్య చేసినట్టుగా తేలింది. అయితే ఈ హత్యకు ఆమెతో పాటు ఆమె బాయ్‌ఫ్రెండ్ మరో ముగ్గురు సహకరించినట్లు జగిత్యాల ఎస్పీ భాస్కర్ తెలిపారు. దీప్తి కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. 5 ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దించారు. శనివారం ఉదయం ఆర్మూర్– బాల్కొండ రూట్‌లో కారులో వెళ్తున్న నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాజాగా ఈ కేసుకు సంబంధించిన వివరాలను జగిత్యాల ఎస్పీ వెల్లడించారు. "బంకా చందనకు హైదరాబాద్ కాలేజీలో.. ఉమర్ షేక్ సుల్తాన్ అనే వ్యక్తి పరిచయ్యాడు. ఆ తర్వాత వారి మధ్య ప్రేమ మొదలైంది. పెళ్లి చేసుకుందామని అనుకున్నారు. చందన ఇటీవల కోరుట్ల వచ్చింది. 19వ తారీఖు ఉమర్ కూడా కోరుట్ల వచ్చాడు. అప్పుడు తనను పెళ్లి చేసుకోవాలని చందన ఉమర్‌ను కోరింది.అతడు సెటిల్ కాకుండా పెళ్లి వద్దు.. మ్యారేజ్ చేసుకుంటే డబ్బు అవరమవుతుంది అని చెప్పాడు. ఇదే విషయాన్ని అదే రోజు ఉమర్ తల్లి, చెల్లి ఫ్రెండ్‌తో కూడా డిస్కస్ చేశారు. ఈ క్రమంలోనే చందన అతడిని పెళ్లి చేసుకోవాలని ఫిక్స్ అయ్యింది. 20వ తేదీ కాల్ చేసి.. తమ పేరెంట్స్ ఊరు వెళ్తున్నారని.. తాను, తన అక్క దీప్తి మాత్రమే ఇంట్లో ఉంటామని చెప్పింది. డబ్బు, బంగారంతో ఎక్కడికైనా వెళ్లి బ్రతుకుదాం అని కోరింది. ఈ సమాచారంతో ఉమర్ ఆగస్టు 28న ఉదయం కార్‌లో కోరుట్లుకు వచ్చాడు. ప్లాన్‌లో భాగంగా చందన.. తన అక్కకు వోడ్కాతో పాటు బ్రీజర్ తెప్పించింది. రాత్రి ఇద్దరూ మద్యం సేవించిన తర్వాత పడుకోవడం జరిగింది. ఈ అవకాశం కోసం ఎదురుచూస్తున్న చందన.. రాత్రి సుమారు 2 గంటల ప్రాంతంలో.. ఇంటి వెనక ఎదురుచూస్తున్న ప్రియుడికి మెసేజ్ చేసింది. దీంతో అతడు ఇంట్లోకి వచ్చాడు. (మిగతా 2లో..)

## 54 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు.. రాష్ట్ర విద్యాశాఖ జీవో జారీ





హైదరాబాద్ : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అందజేసే రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం ఈ ఏడాది 54 మంది టీచర్లను ఎంపిక చేశారు. 2023- 24 విద్యాసంవత్సరానికి గాను 54మంది టీచర్లను ఎంపికచేస్తూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ శనివారం జీవోను జారీచేశారు. ప్రభుత్వ పాఠశాలు, గురుకులాలు, డైట్‌కాలేజీల్లో పనిచేస్తూనే, ఉత్తమ సేవలందించినందుకు గాను వీరిని అవార్డులు వరించాయి. హెడ్ మాస్టర్ కేటగిరిలో 10 మంది, స్కూల్ అసిస్టెంట్ కేటగిరిలో 20 మంది, ఎస్జీటీ/ టీజీటీ/ పీజీటీ కేటగిరిలో 11 మంది, డైట్ లెక్చరర్ కేటగిరిలో ఒకరు, స్పెషల్ కేటగిరిలో 12 మంది టీచర్లు ఈ అవార్డులకు ఎంపికయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని గురుపూజోత్సవం సందర్భంగా ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించే కార్యక్రమంలో సన్మానిస్తారు. అలాగే అవార్డు కింద రూ. 10వేల నగదుతో పాటు సర్టిఫికేట్, మెడల్ అందజేస్తారు.

## త్వరలోనే నల్గొండ ఐటీ హబ్ ప్రారంభం.. మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించాలన్న తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాలు అత్యంత వేగంగా కార్యరూపం దాలుస్తున్నాయని మంత్రి కేటీఆర్ అన్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్, సిద్దిపేట, నిజామాబాద్ తర్వాత మరో ద్వితీయ శ్రేణి నగరమైన నల్గొండలో ఐటీ హబ్ ప్రారంభం కాబోతుందని తెలిపారు. మరికొద్ది వారాల్లోనే ఐటీ హబ్ ప్రారంభిస్తామని ఆయన ట్వీట్ చేశారు. అలాగే.. సింగపూర్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన భారత సంతతి వ్యక్తి ధర్మాన్ షణ్ముగరత్నానికి మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.ఐటీ హబ్ అనేది నల్లగొండకు ఏండ్ల నాటి కల. ఇది రెండు దశాబ్దాలుగా కలగానే ఉండగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో జిల్లా కేంద్రంలో రూ.98కోట్లతో నిర్మితమైనది. తొందరలోనే ఐటీ హబ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇటీవల మెగా కొలువుల మేళా కూడా నిర్వహించారు. (మిగతా 2లో..)

# జమిలి ఎన్నికల నిర్వహణపై కమిటీ..



ఢిల్లీ: బీజేపీ ముందస్తు లోక్‌సభ ఎన్నికలకు వెళ్లే ఆలోచన చేస్తున్నదనే ప్రచారం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో శుక్రవారం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. కాగా, 8 మంది సభ్యులతో శనివారం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం ఈ కమిటీలో కేంద్రమంత్రి అమిత్ షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాశ్ కశ్యప్, సీనియర్ లాయర్ హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారి సభ్యులుగా ఉండనున్నారు.

'ఒకే దేశం–ఒకే ఎన్నికలు (వన్ నేషన్–వన్ ఎలక్షన్)'తో ఒకేసారి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై కమిటీ అధ్యయనం చేస్తుందని ప్రభుత్వం తెలిపింది. జమిలి ఎన్నికల అంశంపై నిపుణులతోపాటు రాజకీయ పార్టీల నేతలతో కమిటీ సమావేశం కానున్నదని, వారి అభిప్రాయాలు తీసుకొంటారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 18 నుంచి 22 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని కేంద్రం నిర్ణయం తీసుకొన్న తర్వాతి రోజునే జమిలి ఎన్నికలపై కమిటీ ఏర్పాటు ప్రాధాన్యం సంతరించుకొన్నది. అయితే పార్లమెంట్ సమావేశాల అజెండాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ఇంత అత్యవసరంగా సమావేశాలు నిర్వహిస్తున్న కేంద్రం, అందుకు కారణంగానీ, సమావేశాల ఎజెండాగానీ వెల్లడించకపోవటంతో ఊహాగానాలు మొదలయ్యాయి. లోక్‌సభను రద్దుచేసి బీజేపీ ముందస్తు ఎన్నికలకు వెళ్లబోతున్నదని జోరుగా ప్రచారం సాగుతున్నది.

**జమిలికి గతంలో కోవింద్ మద్దతు**

2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రధాని మోదీ జమిలి ఎన్నికల నిర్వహణ అంశాన్ని నొక్కి చెబుతూనే ఉన్నారు. 2017లో రాష్ట్రపతి అయిన రామ్‌నాథ్ కోవింద్ కూడా మోదీ అభిప్రాయానికి మద్దతు పలికారు. 2018లో పార్లమెంట్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ వరుసగా ఎన్నికల జరుగుతుండటం వలన ఆర్థికంగా భారం అవడంతో పాటు మానవ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని, ఇదే సమయంలో వరుస ఎన్నికలతో అమల్లోకి వచ్చే ఎన్నికల ప్రవర్తనా నియామావళి వలన అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. జమిలి ఎన్నికలపై విస్తృత చర్చ జరుగాలని, అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలని అన్నారు.



## వీడిన సస్పెన్స్..

(మొదటి పేజీ తరువాయి)

ఇద్దరూ కలిసి ఇంట్లో డబ్బు, ఆభరణాలు తీస్తున్న సమయంలో దీప్తికి మెలుకువ వచ్చి.. అరవడంతో.. చందన తన స్కార్ఫ్‌తో దీప్తి మూతికి, ముక్కును గట్టిగా అదిమిపట్టింది. ఈ సమయంలో ఆమె సోఫా మీద పడిపోయింది. ఆ తర్వాత ఉమర్, చందన కలిసి.. ఇంకో స్కార్ఫ్‌తో దీప్తి చేతులు కట్టేశారు. అయినా అరుపులు వినిపిస్తున్నాయని.. ఇంట్లో ఉన్న ప్లాస్టర్ తీస్కోని.. ఆమె మూతికి, ముక్కుకి వేశారు. అలా 10 నిమిషాలు గడిచేసరికి దీప్తి చలనం కోల్పోయింది. దీంతో లక్షా 20 వేల మనీ, 70 తులాల బంగారం.. ప్యాక్ చేసుకున్నారు. దీప్తి మరణాన్ని వోడ్కా తాగి చనిపోయిందని మభ్యపెట్టేందుకు వెళ్లేటప్పుడు.. ఆమె నోటికి ఉన్న స్కార్ఫ్, ప్లాస్టర్ తీసేశారు. అక్కడి నుంచి హైదరాబాద్ ఉమర్ వాళ్ల ఇంటికి వెళ్లారు. అక్కడ ఉమర్ తన వాళ్లను తీస్కోని%ొా% సేఫ్ జోన్ ముంబై లేదా నాగపూర్‌కు వెళ్తేందుకు యత్నించారు. టెక్నికల్ సమాచారం ద్వారా వీరిని అదుపులోకి తీసుకుని.. కోర్టులో ప్రవేశపెడుతున్నాం" అని జగిత్యాల ఎస్పీ భాస్కర్ తెలిపారు.

## ఇలాంటి డబుల్ బెడ్రూం ఇండ్లు ఉన్నాయా?

(మొదటి పేజీ తరువాయి)

ధర్నాలు లేనే లేవు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు మాటలు చెప్పారు.. కానీ చేసి చూపించలేదు అని మంత్రి మండిపడ్డారు. ఇవాళ పనిచేసే వారెవరో, మాటలు చెప్పే వారెవరో దయచేసి ఆలోచించాలి. కొందరు డబుల్ ఇంజిన్ అని మాట్లాడుతున్నారు. డబుల్ ఇంజిన్ గవర్నమెంట్లలో ఇలాంటి డబుల్ బెడ్రూం ఇండ్లు ఉన్నాయా? అని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఇలాంటి డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టారా? కలలోనైనా ఊహించారా? డబుల్ ఇంజిన్‌లు అన్ని ట్రబులే తప్పా అక్కడ డబుల్ బెడ్రూం ఇండ్లు లేవు. ఈ దేశంలో డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించిన ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ, మన ముఖ్యమంత్రి కేసీఆర్. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా, రూ. 70 లక్షల విలువ చేసే ఇండ్లను మీ చేతుల్లో పెడుతున్నాం. దయచేసి ఈ ఇండ్లను అమ్ముకోవద్దు. ఈ ఇండ్లలో పది కాలాల పాటు ఆత్మగౌరవంతో ఉండాలి. మీరందరూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్‌ను దీవించాలని కోరుతున్నాను. ఎన్నికల ముందు అనేక రాజకీయ పార్టీల నాయకులు వస్తారు.. అందమైన నినాదాలు ఇస్తుంటారు. మనకు కావాల్సింది నినాదాలు కాదు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రభుత్వం కావాలి. ప్రజల కలలను నిజం చేసే నాయకుడు కేసీఆర్ మాత్రమే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## త్వరలోనే నల్గొండ ఐటీ హబ్ ప్రారంభం.. ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచే గాక మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి దాదాపు 15,316 మంది అభ్యర్థులు వచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఈ జాబ్‌మేళాను ప్రారంభించి ఆయా కంపెనీల ప్రతినిధులు, హాజరైన యువతతో మాట్లాడి వెళ్లారు. అనంతరం ఐటీ టవర్‌లో ఉద్యోగాల కల్పనకు తొలి దశలో 13 కంపెనీలు రాగా వివిధ విభాగాల్లో పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలకు తొలి దశలో 350 మందిని ఎంపిక చేశారు. ఉద్యోగాలకు ఎక్కువగా బీటెక్, ఎంబీఏ, డిగ్రీ పూర్తి చేసిన వారు పోటీపడ్డారు.

## 104 కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**సి ఐ టి యు నాయకులు దుంపల రంజిత్ కుమార్**




మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 02, ప్రజాపాలన : 104 కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సి ఐ టి యు నాయకులు దుంపల రంజిత్ కుమార్ అన్నారు. శనివారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 104 కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 104 ఉద్యోగుల సేవలు మరువలేనివి గ్రామ గ్రామన ప్రజలకు వైద్య అందిస్తూ కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయకపోవడం చాలా దారుణం అని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో పని చేసే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ విధానం మారాలని అన్నారు. ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి నేరుగా ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళన పోరాటాలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాస్ చారి ఎస్. శ్రీనివాస్ 104 కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేదావతి జిల్లా కోశాధికారి శిరీష పూర్ణ శాంతం జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాబోధి కృష్ణమూర్తికి 'గిడుగు' జాతీయ పురస్కారం



హైదరాబాద్ : గిడుగువారి 161వ జయంతి వేడుకలు హైదరాబాద్, దొడ్డి కొమురయ్య హాలులో 'గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్, శంకరం వేదిక ' సంయుక్త నిర్వహణలో, సంస్థల అధ్యక్షులు గిడుగువారి మునిమనుమరాలు కాంతికృష్ణ, యలపర్తి ధనలక్ష్మిల ఆధ్వర్యంలో, ప్రముఖ కవి కళారత్న డా.బిక్కికృష్ణ సభాధ్యక్షతన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణా బీసీ కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, గౌరవ అతిథులుగా తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నాళేశ్వరం శంకరం, శత చిత్ర సినీ నిర్మాత టి. రామసత్యనారాయణ, ఐ.ఆర్.ఎస్ అధికారి, కవి డా.జెల్ది విద్యా ధరరావు, ఐ.పి.ఎస్ అధికారి, కవి, రంగస్థల నటుడు రామదాస్ తేజోవత్, కవయిత్రి కళా తాటికొండ, హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాష అందరికోసం, ఏ కొందరి భాష కాకూడదని, గిడుగు వారు వాడుక భాషకోసం శ్రమించారని, అట్టడుగు కులాల వారిని అక్కున చేర్చుకున్న మహనీయుడి జయంతిని తెలుగు భాష దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విషయం అని అన్నారు. వారి స్ఫూర్తితో, సమాజంలో ఇంకా గుర్తింపు నోచుకోని కులాల వారికీ భాషా ఫలాలు అందించాలన్నారు. కుల మతాల కతీతంగా ప్రతి ఒక్కరూ అట్టడుగు సమాజ అభివృద్ధి కోసం పనిచేస్తే అదే గిడుగు వారికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళా, సాహిత్య, సామాజిక రంగాలలో సేవలనందిస్తున్న వారికి గిడుగు వారి పేరిట జాతీయ పురస్కారాలు అందజేశారు. ఇందులో భాగంగా అనంతపురం నగరానికి చెందిన మహాబోధి వ్యవస్థాపకులు, జాషువా స్మారక కళా పరిషత్ జాతీయ కన్వీనర్, కవి, రచయిత, దాసన్నగారి కృష్ణమూర్తికి శాలువా, జ్ఞాపికతో సత్కరించి, "జాతీయ సాహిత్య సేవారత్న" పురస్కారాన్ని, తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్, డా.వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, కాంతికృష్ణ, యలపర్తి ధనలక్ష్మి, ఐపీఎస్ అధికారి రామదాసు తేజోవత్, డా.నాళేశ్వరం శంకరం, డా.జెల్ది విద్యాధర రావు, ఐ.ఆర్.ఎస్, డా. బిక్కి కృష్ణ, అతిథుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. తదనంతరం అవార్డు గ్రహీత మహాబోధి కృష్ణమూర్తి మాట్లాడుతూ... గత 37 సంవత్సరాలనుండి తాను ఉద్యోగ, సామాజిక, కళా సాహిత్య రంగాలలో తాను చేస్తున్న సేవలను గుర్తించి, నాకీ పురస్కారం ఇవ్వటం చాలా గౌరవంగా భావిస్తున్నాను. అదేవిధంగా గిడుగు వారి ఆశయాల సాధనలో ఇలాంటి పురస్కారాలతో ప్రోత్సహించడం గొప్ప విషయం అన్నారు. అవార్డు ఇచ్చిన నిర్వాహకులు బిక్కి కృష్ణకు ధన్యవాదములు తెలిపారు.

# గుడిసెలను తగలబెట్టారు

**భూకబ్జాదారులపై కేసులు నమోదు చేసి కఠినం గా శిక్షించాలి**
**సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిసిన బాధితులు**





మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 02, ప్రజాపాలన.జిల్లాలోని చెన్నూరు మండలం బావురావు పేట గ్రామం శివారు సర్వే నెంబర్ 8 లో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమిలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న మిమ్ములను బెదిరించి తమ గుడిసెలను తగులబెట్టారని సిపియం ఆధ్వర్యంలో శనివారం నస్పూర్ కలెక్టరేట్ కార్యాలయంలో సాయంత్రం జిల్లా కలెక్టర్ కు బాధితులు వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా సిపియం పార్టీ రాష్ట్ర నాయకులు పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలు గత ఆరు మాసాలుగా ప్రభుత్వ భూమి లో గుడిసెలను వేసుకుని నివసిస్తున్నారని అన్నారు. ఇది ఓర్వలేని కొంతమంది ఆ భూమిని కబ్జా చేయడం కోసం శనివారం ఉదయం 9గం:లకు పేదల వేసుకున్న గుడిసెల్ని 200 మంది రౌడిలతో, గుండాలను పంపి ట్రాక్టర్లతో గుడిసెలను కూల్చి , పెట్రోల్ పోసి దగ్ధం చేశారని తెలిపారు. అడ్డుపోయిన మహిళలపై కూడా దాడులు చేసి, ఇష్టం వచ్చినట్టు చెడు మాటలతో తిట్టినట్లు తెలిపారు. .చెన్నూరు నడిబొడ్డులో ఇంత దాష్టీకానికి పాల్పడిన భూకబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, అక్రమ పట్టాలను వెంటనే రద్దుచేసి, గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ పేదలకు రక్షణ కల్పించాలని , లేకుంటే రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి,దాసరి రాజేశ్వరి, గోమాస ప్రకాష్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,దుంపల రంజిత్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు, ఎండి అవిజ్ సిపిఎం చెన్నూరు పట్టణ కార్యదర్శి, సభ్యులు మహేష్,రాజేశ్వరి,బుదక్కా, మధు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్**



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 2, ప్రజాపాలన :2వ ఓటరు జాబితా సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం - 2023లో భాగంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను 18 సం.లు నిండిన వయస్సు అర్హత గల వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల ఆక్స్ఫర్డ్ పాఠశాలలో 235 నుండి 238 వరకు గల పోలింగ్ కేంద్రాలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 18 సం. లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలలో నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు ఆన్లైన్లో %జశీవతీం.వఙఱ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా చేసుకోవచ్చని, ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సమస్యలపై నిర్భయంగా సంప్రదించవచ్చు

**జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్**



ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 02 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలోని మహిళలు, యువతులు, ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ టీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడవద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవిటీజింగ్, అవగాహన కార్యక్రమాల ద్వారా జిల్లాలో అవగాహన కల్పించామన్నారు. షీ టీంకు ఆగస్టులో 5 ఫిర్యాదులు, 2 ఎఫ్ఐఆర్ లు, 3 కౌన్సెలింగ్ నిర్వహించామని, ఈ సంవత్సరంలో 27 ఫిర్యాదులు రాగా, 8 ఎఫ్ఐఆర్లు నమోదు కాగా, ఒక పిటి కేసు నమోదు చేశామని, విద్యార్థినులను వేధిస్తున్న తొమ్మిది మందిని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని తెలిపారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని,భద్రతకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేనివారు 8712670564, లేదా 100 కు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## సమతా సైనిక్ దళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా మాచన్ పల్లి రామస్వామి నియామకం





చేవెళ్ల సెప్టెంబర్ 02, (ప్రజాపాలన):పిడిత వర్గలపై జరిగే దాడులను వివక్షను ఎదుర్కొనేందుకే సమతా సైనిక్ దళ్ పని చేస్తుంది అని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మాల రవీందర్ బౌద్ధ పేర్కొన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో శుక్రవారం సమతా సైనిక్ దళ్ సంఘం సభ్యుల సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్పుల మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు మాల రవీందర్ బౌద్ధ పాల్గొన్ని నూతనంగా జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅంబేద్కర్ ఆలోచనలతో పురుడు పోసుకున్న సంస్థ దేశంలోని అని వర్గాల అభ్యున్నతి కోసం చైతన్య కార్యక్రమాలు, ఆరోగ్య కార్యక్రమాలు మరియు సమాజంలో పిడీత వర్గలపై జరిగే దాడులను వివక్షను ఎదుర్కొనేందుకు ఈ సంస్థ పని చేస్తుంది అని భారతదేశంలో భారతీయత అనే భావన నెల కోల్పోవడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. అనంతరం జిల్లా,మండల్, కమిటీల ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దామరగిద్ద గ్రామానికి చెందిన మాచన్ పల్లి రామస్వామి ని, ఉపాధ్యక్షులుగా బురాన్ నరేష్,కార్యదర్శులుగా పోతురాజు నరేష్, మాల నర్సిములనుమండల్ అధ్యక్షులు గా పామేనా గ్రామానికి చెందిన బ్యాగారి రవి కుమార్,ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ లను ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూతనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు సంఘాని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ రాజ్,ప్రభాకర్,రాంచందర్, విజయ్, నర్సిములు,నవీన్,యాదగిరి,మల్లేష్, ఇజ్రాయిల్,సతీష్,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## నేడు బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ బీపీ, షుగర్ ప్రత్యేక మెగా క్యాంప్

బోనకల్, సెప్టెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి: నేడు బోనకల్ మండల కేంద్రంలో అనగా 03.09.2023 న ఆదివారం (ప్రతి నెల మొదటి ఆదివారం) మేఘ శ్రీ హాస్పిటల్ బోనకల్ నందు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో అమరజీవి కామ్రేడ్ తూము ప్రకాశ రావు జ్ఞాపకార్థంగా 'బీపీ షుగర్ మెగా క్యాంపు"ను నిర్వహించబడును. నిపుణులైన వైద్యుల చే పరీక్షించి కేవలం రూ.100 కే నెలకు సరిపడా మందులు ఇవ్వబడునని మెగా శ్రీ హాస్పిటల్ నిర్వాహకులు ఆకే న పవన్, సాధన పల్లి అమర్నాథ్ తెలిపారు. ఈ సదవకాశాన్ని మండల ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని వారు కోరారు.

## సమ్మెబాట పట్టనున్న గిరిజన ఆశ్రమ హాస్టల్ వర్కర్లు



మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 02, ప్రజాపాలన : తొమ్మిది నెలలు గడిచిన రాని వేతనాలు బ్రతుకుతెరువు ప్రశ్నార్థకంగా మారుతుందని సమ్మెబాట పట్టనున్న గిరిజన ఆశ్రమ హాస్టల్ వర్కర్లు అని సి ఐ టి యు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దుంపల రంజిత్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల, హాస్టల్ లో పనిచేసే అన్ని రకాల హాస్టల్ వర్కర్లకు గత సంవత్సరం డిసెంబర్ నుండి ఆగస్టు వరకు తొమ్మిది నెలలు గడిచిన వేతనాలు మాత్రం ప్రభుత్వం చెల్లించలేదని దీనితో వేతనాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. జులై 11 వ తారీకు రోజున సమ్మె నోటిషు ఇచ్చిన ప్రభుత్వ మాత్రం స్పందించలేదు అని సెప్టెంబరు 6 తేదీ లోగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టి. లక్ష్మణ్ భాగ్య భీమయ్య జిల్లా కమిటీ నాయకులు లక్ష్మీ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలింగ్ స్టేషన్లను సందర్శించిన తాసిల్దార్ పున్నం చందర్



బోనకల్, సెప్టెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ముష్టికుంట్ల, బోనకల్, రావినూతల, గోవిందాపురం ఎల్ గ్రామాలలో శనివారం మండల తాసిల్దార్ పున్నం చందర్ ఆయా గ్రామాల పోలింగ్ స్టేషన్ల ను సందర్శించారు. ముందుగా ముష్టికుంట్ల గ్రామంలో 105, 106, 107,108 పోలింగ్ స్టేషన్ లను సందర్శించారు. అనంతరం బోనకల్ మండల కేంద్రంలో గల 113, 114, 115 పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. అదేవిధంగా రావినూతల గ్రామంలో 116, 117, 118, 119, గోవిందపురం ఎల్ గ్రామంలో 122, 123 గల పోలీస్ స్టేషన్లో సందర్శించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్, బోనకల్ గ్రామపంచాయతీ వర్కర్ నాగరాజు, రావినూతల గ్రామ పంచాయతీ వర్కర్ మరీదు పుల్లయ్య, అంగన్వాడి టీచర్లు చేబ్రోలు ఉ ష, గుగులోతు ఉష తదితరులు పాల్గొన్నారు.

## వెల్స్పున్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



చేవెళ్ల సెప్టెంబర్ 02,(ప్రజాపాలన):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షా బాద్ మండలం నాగర్ గూడ గ్రామంలో వెల్స్పున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరంఏర్పాటు చేశారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని గ్రామ సర్పంచి ఈదుల కృష్ణ గౌడ్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరాన్ని వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగర్ గూడ గ్రామంలో ఏర్పాటు చేసినందుకు అదేగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈయొక్కఉచిత వైద్య శిబిరాన్ని గ్రామంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం వైద్య పరీక్షలు 222 మంది ప్రజలు పరీక్షలు చేసుకోగా వారికి మందులు పంపిణీ చేశారు. పరీక్షలు చేసుకున్న తర్వాత, వివిధ సమస్యలతో బాధపడుతున్న వారికి 25 మంది పైగా ఆపరేషన్ పోవాల్సిందిగా , డాక్టర్ లు సూచించారు. వారి ఆపరేషన్ కోసం అవసరమైన అన్ని విధాల పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ లో చేస్తారని, వీరికోసం సోమవారం రోజు ప్రత్యేకంగా బస్సులో తీసుకెళ్లి ఫ్రీ ఆపరేషన్ చేయడం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ మరియు వారి బృందం పాల్గొన్నారు వెల్స్పున్ ఫౌండేషన్ జిఎం సురేఖ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ డి జిఎం సుమన్ కుమార్ మరియు నీరజ వారి సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే జన హృదయ విజేత: వై ఎస్ ఆర్



చేవెళ్ల సెప్టెంబర్ 02,(ప్రజాపాలన): దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఉమ్మడి రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి డి సి సి మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దేవర సమత అన్నారు. దివంగత వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం చేవెళ్లలోని షాబాద్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పేదప్రజల గుండెలో నిలిచిపోయే మహా మనిషి, ఆరోగ్య శ్రీ ప్రదాత మరిచి పోలేని జన హృదయ విజేత వైఎస్సార్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. ఆయన ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బాటలు వేసిన ఆయన పేదల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. వైఎస్ఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల్లో ప్రతి పేద వాడి ఇంటికి ఏదో ఒకటి చేరిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్తు, పావలా వడ్డీ రుణాలు వంటి సంక్షేమ పథకాలతో వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఇలాంటి పథకాలు తెలంగాణ మళ్ళీ రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి,ఉప సర్పంచ్ గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్, %ఎజ్ఎ% గుండాల రాములు,వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి,మల్లేష్,శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు నారాయణ, యువజన కాంగ్రెస్ నాయకులు మధ్యల శ్రీనివాస్, ఓబీసెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్,%జుఖఎం% డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, పల్గుట శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు దేవల్ గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, యువజన కాంగ్రెస్ నాయకులు సుశాంత్, అల్లాడ హరీశ్వర్ రెడ్డి, కావలి తిరుపతి, బురాన్ సురేష్,మైనార్టీ చేవెళ్ల విభాగం అధ్యక్షుడు లాకెత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముడిమాల్ రాములు, కేసారం గ్రామ నాయకులు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు...

# అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండాలి: రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 2, ప్రజాపాలన : రాష్ట్రంలో 18 సంలు వయస్సు నిండిన స్త్రీ, పురుషులు, ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులు అందరి వివరాలు ఖచ్చితంగా ఓటరు జాబితాలో ఉండాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్స్ రెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. 2వ ఓటరు జాబితా సంక్లిప్త పునరీక్షణ కార్యక్రమం - 2023లో భాగంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను జిల్లా ఎన్నికల అధికారులు పర్యవేక్షించాలని, తమ పరిధిలో వయస్సు గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉ ండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**స్పష్టమైన ఓటరు జాబితా తయారు**

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ మాట్లాడుతూ ఎన్నికల ఓటరు నమోదు అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, ఆయా మండలాల తహశిల్దార్ల సమన్వయంతో ఓటరు నమోదు, మార్పులు, సవరణలు, తొలగింపుల ప్రక్రియను జిల్లాలో పకడ్బంధీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 19వ తేదీ వరకు చేపట్టిన నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల ప్రక్రియలో భాగంగా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని, సహాయ ఎన్నికల అధికారుల సమన్వయంతో పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదతరులు పాల్గొన్నారు.

## పండుగల సాయన్న నూతన విగ్రహానికి 51వెలు విరాళంగా ఇచ్చిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అతెల్లి అనంతరెడ్డి



చేవెళ్ల సెప్టెంబర్ 02,(ప్రజాపాలన):చేవెళ్ల పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న పండుగల సాయన్న విగ్రహానికి భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తల్లి అనంతరెడ్డి 51 వేల రూపాయలను అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముదిరాజ్ ల ఆరాధ్య దైవం పండుగల సాయన్న విగ్రహ ఏర్పాటుకు విరాళంగా అందజేసిన చేస్తున్నందుకు అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. పండుగ సాయన్న పేద ప్రజల అభివృద్ధి కోసం ముసుమలు పెత్తందాలు ఎదురించి , పేద ప్రజల పక్షాన పోరాడి ప్రాణాలర్పించిన పకళాకారుడని, జానపద కళాకారుడు కిన్నెర వైద్యాన్ని యోగించి చైతన్య వంతులుగా చేశారని.అలాంటి మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజుల సంఘం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యవతికి నివాళులర్పించిన ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు..

తల్లాడ, సెప్టెంబర్ 2 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన లిసుంకర సత్యవతి ఇటీవల మృతిలి చెందారు. శనివారం ఆమె దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లిఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరైలి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సారుభూతిని వ్యక్తం చేశారు. సత్యవతి అకాల మృతి బాధాకరమన్నారు. నివాళులర్పించిన వారిలో అన్నారుగూడెం లిసొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, కలకోడిమా ఎంపీటీసీ ఆదూరి వెంకటేశ్వర్లు, బాలపేట గ్రామ సర్పంచ్ కోసూరు నరసింహారావు, శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## గుంటూరు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ మీట్ లో వాగ్దేవి కళాశాల విద్యార్థుల ప్రతిభ




పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 2 (ప్రజా పాలన ప్రతినిధి.): ఆగష్టు 31న గుంటూరు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు బి.ఆర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 8 మంది విద్యార్థులు వాగ్దేవి జూనియర్ కళాశాల నుండి గెలుపొందారని కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వర రావు గారు తెలిపారు. అండర్ -18 విభాగం లో 6 గురు విద్యార్థులు:జజ్జారి యశ్వంత్ 800 %ండ% 1500 మీ రన్నింగ్ లో మొదటి స్థానం.అడపాలనాగేంద్ర బాబు 400 %ండ% 100 మీ రన్నింగ్ లో రెండోవా స్థానంకీలమ్ గోపీచంద్ డిస్కస్ త్రో లో రెండొవ స్థానంవిజయ్ షాట్ పుట్ లో రెండొవ స్థానంపసుపులేటి భానుప్రకాష్ జావెలిన్ త్రో డిస్కస్ త్రో లో రెండొవ స్థానం . అశోక్ రెడ్డి షాట్ పుట్ లో 3వ స్థానం అండర్ 16 విభాగం లో ఇద్దరు విద్యార్థులు:గుత్తికొండ మోహన్ డిస్కస్ త్రో జావెలిన్ త్రో మొదటి స్థానం నంబుల నాగ శిరీష షాట్ పుట్ లో రెండొవ స్థానం %ండ% 800 మీ రన్నింగ్ లో3వ స్థానం లో విద్యార్థులు గొప్ప ప్రతిభ కనపరిచారని కళాశాల సెక్రటరీ %ండ% కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ రాయల శ్రీనివాసరావు, ఓగూరి నాగేశ్వర రావు, పాశం కృష్ణారావు, పి.వీ అచ్యుత రావు, కాట్ల రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్ర ప్రసాద్ మరియు ఫీజికల్ డైరెక్టర్ రాయల ఆంజనేయులు విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



కార్వేటినగరం మండలం (ప్రజా పాలన) కార్వేటి నగరం మండల కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ 52వ పుట్టినరోజు వేడుకలు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో అందరి ఆయుష్షును పోసుకొని నిండు నూరేళ్లు దీర్ఘాయుష్షుగా ఉండాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నాము అన్నారు. అదేవిధంగా 2024లో కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ అని వుద్ఘాటించారు.రాబోవు రాజ్యం రామరాజ్యం అని, ప్రజలకు మంచి చేయుటకు దేవుడు సృష్టించిన మానవతామూర్తి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. అనంతరం పార్టీ మండల నాయకులతో కలిసి భారీ కేక్ కట్ చేసి, పవన్ కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, హర్షద్వానాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులు భానుచంద్రారెడ్డి, జన సైనికులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు


మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్టాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 03, సెప్టెంబరు 2023

## నిధులు లేక నీరసించిన స్థానిక సంస్థలు

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం రూపుదిద్దుకోవాలన్నా, ప్రజాస్వామ్యం విజయవంతం కావాలన్నా 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం స్థానిక సంస్థలు స్వయం పాలన దిశగా ముందుకు సాగాలి. ఆంధ్రప్రదేశ్‌లో 1983లో పంచాయతీరాజ్ సంస్థల నిర్మాణ క్రమం, రెవెన్యూ పాలనలో కొన్ని సంస్కరణలు ప్రవేశ పెట్టారు. 1959లో తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తుల చట్టాన్ని తొలగించి ఆంధ్రప్రదేశ్ మండల ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రణాళిక అభివృద్ధి సమీక్ష మండళ్ల చట్టం 1986ను ప్రవేశ పెట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మూడంచెల పంచాయతీరాజ్ నిర్మాణ క్రమంలోని బ్లాకు పంచాయతీల స్థానంలో మండల ప్రజాపరిషత్‌లు, జిల్లా పరిషత్తుల స్థానంలో జిల్లా ప్రజాపరిషత్తులు ఏర్పాటు చేశారు. రుసుములు, జరిమానాల ద్వారా లభించే వనరులు, స్టాంప్ డ్యూటీపై సర్‌చార్జీలో వాటా, భూములపై గ్రామ పంచాయతీ విధించే సెస్సుపై లెవీ వసూళ్లు, కొన్ని ప్రత్యేక పథకాల అమలుకు బ్లాకు బడ్జెట్ నుంచి నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే కొన్ని సహాయక నిధులు మండల పరిషత్తుకు ఆదాయం. గత మూడు సంవత్సరాలుగా నిధులు లేక, వచ్చిన నిధులు దారి పక్కదారి పట్టిన అడిగే నాథుడే కరువయ్యారు. అభివృద్ధి ప్రణాళికల తయారీ, గ్రామ పంచాయతీల పర్యవేక్షణ ఎక్కడా కనిపించడం లేదు. దేశంలో మూడంచల ప్రభుత్వ వ్యవస్థలో కింది స్థాయిలో కీలకంగా పాలన సాగించే పంచాయతీరాజ్ స్థానిక సంస్థలను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. స్థానిక పాలనను వారి కనుసన్నల్లో, చెప్పుచేతల్లో ఉంచుకునే ప్రయత్నం చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఆర్థిక స్థితిపై, లావాదేవీలపై లేని పెత్తనం చెలాయిస్తున్నాయి. ఈ చర్యల కారణంగా స్థానిక సంస్థలు ఆర్థిక, పాలన స్వేచ్ఛను కోల్పోతున్నాయి. వ్యవసాయ రంగం అభివృద్ధి, గ్రామీణ అడవుల పెంపకం. పాథమిక విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, సమాచారం మొదలైన విషయాలు సంబంధించి ప్రత్యేక పాలన బాధ్యత పూర్తిగా విస్మరించారు. 1992లో 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా కేంద్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పలు నిర్ణయాలు తీసుకుంది. వాటిలో ప్రతి ఐదేండ్లకు స్థానిక సంస్థలకు ఎన్నికలు తప్పనిసరిగా నిర్వహించాలని, రాష్ట్ర స్థాయి ఎన్నికల సంఘం ఏర్పాటు చేయాలని, విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు, రోడ్లు లాంటి 29 అంశాల్లో గ్రామస్థాయిలో పంచాయతీలకు, మండల స్థాయిలో మండల పరిషత్ లకు, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ లకు, మున్సిపల్, నగరపాలక సంస్థలకు బాధ్యతలు వచ్చాయి. కానీ ఆ సవరణలు తాలూకు ఫలితాలు ఆచరణలో నేటికీ అమలు కావడం లేదు. రాష్ట్రాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. దశాబ్దాలుగా ప్రభుత్వాలు పంచాయతీరాజ్ వ్యవస్థను, స్థానిక సంస్థలను నిర్లక్ష్యంతో నిర్వీర్యం చేస్తున్నాయనడానికి ఇదే ఉదాహరణ. 1994లో ఏర్పడిన పంచాయతీరాజ్ చట్టం ద్వారా 2014లో రాష్ట్ర విభజన వరకు పంచాయతీరాజ్ పాలన కొనసాగింది. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు కొంత కాలంగా అధికారాలు, నిధులు లేక ఉత్సవ విగ్రహాలుగా మిగిలారు. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో నూతన పంచాయతీరాజ్ చట్టం 2018 ఏర్పాటు అత్యంత నాటకీయంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ లో కూడా 2020లో ఆర్డినెన్స్ ద్వారా తమకు అనుకూలంగా ప్రభుత్వం చట్ట సవరణ చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలను వారి కనుసన్నల్లో, చెప్పుచేతుల్లో ఉంచుకునేందుకు అతిగా చేస్తున్న ప్రయత్నాలుగా ఈ చట్ట సవరణలు కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఆర్థిక స్థితిపై, లావాదేవీలపై ప్రభుత్వం తనకు లేని పెత్తనం చేస్తోంది. ఈ చర్యల కారణంగా స్థానిక సంస్థలు ఆర్థిక స్వేచ్ఛతోపాటు, పాలనా సౌలభ్యాన్ని కోల్పోతున్నాయి. ప్రజాస్వామ్యంలో పరిపాలనా వికేంద్రీకరణకు నమూనాలుగా, ప్రజలకు చేరువగా ఉండే, ప్రజా ప్రతినిధుల వ్యవస్థకు జీవం పోసే స్థానిక సంస్థలను రాజ్యాంగంలో చెప్పినట్లుగా స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించాలి. కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు పొందుతున్న అన్ని ప్రాధాన్యతలు, నిధుల వాటా లాగే, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తన బడ్జెట్ లో స్థానిక సంస్థలకు వాటా నిధులు కేటాయించాలన్న స్థానిక సంస్థల డిమాండ్ దశాబ్దాలు గడిచినా నెరవేరడం లేదు. ప్రస్తుతం స్థానిక సంస్థలు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేల పెత్తనంలో నలిగిపోతున్నాయి. దీన్ని ప్రభుత్వం, అధికారులు నిరంతరం ప్రోత్సహిస్తున్నారు. 73, 74 రాజ్యాంగ సవరణలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తప్పనిసరిగా అమలు జరగాలన్న విధి విధానాలు రావాలి. ఇందుకోసం అవసరమైతే మరో రాజ్యాంగ సవరణ జరగాల్సిన అవసరం ఉంది. తద్వారా జాతీయ పంచాయతీరాజ్ చట్టం ఏర్పాటు జరిగి దేశవ్యాప్తంగా ఒకే పంచాయతీ రాజ్ చట్టం అమలుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. అప్పుడే రాష్ట్రాల స్వార్థపూరిత నిర్ణయాల ద్వారా స్థానిక సంస్థల సాధికారతకు జరుగుతున్న నష్టం పూడుతుంది. అప్పుడే గ్రామాల పురోభివృద్ధికి మార్గం ఏర్పడుతుంది. రాజ్యాంగ సవరణలు అమలుకు నోచుకోకపోయినా కేంద్ర ప్రభుత్వం చర్యలకు పూనుకోకపోవడం దురదృష్టకరం. స్థానిక సంస్థలకు కనీసం ఐదేండ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టపడటం లేదు. గత్యంతరం లేక న్యాయస్థానాల్లో కేసుల వేసి ఎన్నికలు జరుపుకోవాల్సిన దుస్థితి కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వాల దయా దాక్షిణ్యాలతో మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. ప్రభుత్వాలు తమ బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న ఆర్థిక సంఘ నిధులను నిలువునా దోపిడీ చేస్తు పక్కదారి పట్టించినా అడిగే నాథుడే లేడు. తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం 2018 ప్రకారం ఆయా ప్రజాప్రతినిధులు పూర్తిగా కలెక్టర్ ఆధీనంలోకి వెళ్లారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను కలెక్టర్ తన కింది ఉద్యోగులుగా పరిగణించే పరిస్థితి నెలకొంది. వారిని సస్పెండ్, రిమూవ్ చేసే అధికారాన్ని ఈ చట్టం కలెక్టర్లకు కట్టబెట్టింది. అంతేకాకుండా నిరంతర రాజకీయాలతో సతమతమయ్యే గ్రామాల్లో నేరుగా ప్రజల ద్వారా ఎన్నికైన సర్పంచ్ అధికారాలకు కత్తెర వేస్తూ, ఉపసర్పంచ్ కు చెక్ పవర్ లో జాయింట్ సంతకం కల్పించి, రాజకీయ వివాదాలను సృష్టించి ప్రభుత్వం వినోదం చూస్తోంది. పారదర్శకత పేరుతో ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నం ప్రజామోదంతో నేరుగా గెలిచిన సర్పంచ్ వ్యవస్థను అనుమానిస్తూ, అవమానిస్తూ, కించపరుస్తున్న తీరు అత్యంత దుర్మార్గకరం. సకాలంలో పనులు నిర్వహించాలని అధికారుల ఒత్తిడి, గ్రామంలో ఒక్క మొక్క చనిపోయినా సర్పంచ్ దే బాధ్యత అని ప్రభుత్వం.. ఇలా ప్రజాప్రతినిధులపై వేధింపులు కొనసాగిస్తోంది. దీనికి రాజకీయం తోడై అనేక మంది సర్పంచులు నేడు తెలంగాణ రాష్ట్రంలో సస్పెన్షన్‌కు గురై మానసిక వేదన అనుభవిస్తున్నారు. పనులు చేసిన సర్పంచులకు నిధులు సకాలంలో చెల్లింపులు జరగడం లేదు. అధికారులు బిల్లులు చేయక, చేసిన అప్పులు తలకు మోపెడై రాష్ట్రంలో కొందరు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. సొంత ఆస్తులను అమ్మి, అభివృద్ధి పనులు నిర్వహించి, పరువు కోసం వాటి అప్పులను తీర్చేందుకు నేడు సర్పంచులు ప్రయత్నం చేస్తున్న తీరును ప్రభుత్వాలు ఇకనైనా గుర్తించాలి. నూతన చట్టం అమలులో, ఆచరణలో ఉన్న లోపాలను సవరించడానికి సర్పంచ్ సంఘాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి ప్రభుత్వాలకు చేరడం లేదు. నిధుల నిర్వహణలో పంచాయతీలకు చెందిన సాధారణ నిధులను కూడా ప్రభుత్వాలు సిఎఫ్ఎమ్ఎస్ పేరుతో తన చేతుల్లోనే ఉంచుకుంటోంది. గ్రామాల్లో అనేక అత్యవసర పనులు చేయడానికి కూడా నేడు సర్పంచులు.. పాలకవర్గం, అధికారులపై ఆధారపడాల్సి వస్తోంది. స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనేక వాటా నిధులు ఆగిపోయాయి. గతంలో ఉన్న రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు ఇయ్యాల కనుమరుగైపోయాయి. ఇలా స్థానిక సంస్థల ద్వారా గ్రామాలకు జరగాల్సిన అభివృద్ధిని ప్రభుత్వాలు అడ్డుకుంటున్నాయి. అనేక రాజకీయ, ఆర్థిక ఒడిదుడుకులతో ప్రజా సేవ చేద్దామన్న కాంక్షతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్హత కలిగిన అనేక మంది యువత నేడు నిరుత్సాహంగా, నిస్తేజంగా మారడానికి ప్రభుత్వ నియంతృత్వ, అధికార కేంద్రీకరణ చర్యలే కారణమవుతున్నాయి. దీన్ని వ్యతిరేకిస్తూ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు విడివిడిగా, సంఘాలుగా ఏర్పడి ఎన్ని రకాల ఉద్యమాలు చేసినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదు. ఇటీవల ఏపీలో అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన14, 15 ఆర్థిక సంఘ నిధులను సర్పంచ్ ప్రమేయం లేకుండానే వారి ఖాతాల నుంచి ప్రభుత్వం తన ఖాతాకు మళ్ళించుకున్న తీరు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉంది. తెలంగాణాలో అధికారులది స్థానిక సంస్థలకు సమాంతర పాలన ఉంటే, ఏపీలో గతంలో జన్మభూమి కమిటీలు, నేడు సచివాలయ, రైతు భరోసా కేంద్రాలు, వలంటీర్ వ్యవస్థలు సమాంతర పాలనను కొనసాగిస్తూ పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం దశ నుంచి నిర్జీవంగా మారుస్తున్నాయి. వికేంద్రీకరణ ద్వారానే నిజమైన అభివృద్ధి అని మాట్లాడుతున్న ప్రభుత్వాలు అందుకు బిన్నంగా వ్యవహరించడం సిగ్గుచేటు.

# శాస్త్ర జ్ఞానాన్ని అడ్డుకుంటున్న మోడి పాలన

నిజానికి భారతదేశం శాస్త్ర జ్ఞాన సంపన్నమైంది. అది చాలా కాలం మతోన్మాదం వల్ల మరుగున పడింది. మతోన్మాదం అనేది ఒక పెద్ద శాస్త్ర జ్ఞాన అవరోధ కుడ్యం. ఈనాడు దాన్ని అధిగమించగలిగితే విశ్వం మన చేతిలోకి వస్తుంది. రాబోయే తరాలు చంద్రుణ్ణి స్వయంగా చూడగలుగుతాయి. సూర్యుణ్ణి సొంతం చేసుకోగల్గుతాయి. భారతదేశం ఆగష్టు 23వ తేది జ్ఞాన నేత్రాన్ని తెరిచింది. ఆ రోజు సాయంత్రం 4 గం॥లకు దాని లోపలి నుంచి ప్రగ్యాన్ రోవర్ సాఫీగా బయటికొచ్చింది. ఇక 14 రోజుల పాటు ల్యాండింగ్‌కు నిర్దేశించిన ప్రదేశానికి విక్రమ్ ల్యాండర్ ల్యాండ్ అయ్యింది. ఇటువంటి పరిశోధనలు ఎప్పుడో జరగాల్సింది కానీ భారతదేశం తమ పూర్వ ఖగోళశాస్త్ర జ్ఞానాన్ని విస్మరించింది. నిజానికి భారతదేశంలో హిందూ మత భావనకు ఖగోళశాస్త్ర భావనకు పెద్ద యుద్ధమే జరుగుతుంది. అసలు ప్రపంచ వ్యాప్తంగా విశ్వ విజ్ఞానానికి వ్యతిరేకంగా మత వాదులు ఎంతోమంది శాస్త్రవేత్తలను హింసించారు, దగ్ధం చేశారు, జైల్లో పెట్టారు. కానీ శాస్త్ర జ్ఞానం ఆగలేదు. అది మహోన్నతమైన స్రవంతిగా సాగుతూనే వెళ్లింది. ఇక భారత దేశానికి వస్తే వీళ్లకు సముద్రమే అర్థం కాదు. పాల సముద్రం మీద ఆదిశేషుడు పవళించుచున్నాడని చెబుతున్నారు. సముద్రాలలో పాలసముద్రం, నేతి సముద్రాలు అని వుండవు. పాల సముద్రం తోడు వేస్తే పెరుగు సముద్రం అవుతుంది కదా! మరీ పాల సముద్రం ఎలా అవుతుంది? మరీ వీళ్లకి చిన్న హేతువాద దృక్పథం కూడా లేదు. మూఢాచారాల ఊబిలో వీళ్లు శాస్త్రజ్ఞానాన్ని తెలుసుకోలేకపోయారు. అందుకే మత వాదులు ప్రపంచమంతటిగా సాంకేతిక, శాస్త్ర, విజ్ఞాన ప్రవాహాన్ని అడ్డుకుంటూ వచ్చారు. మొదటిగా మిల్కివే సిద్ధాంతం వచ్చినప్పుడు ఈ మత వాదులంతా విస్తుబోయారు. మిల్కివేలో మొత్తం 10 వేల కోట్లకు పైగా నక్షత్రాలున్నాయి. పోలిష్ శాస్త్రవేత్త కోపర్నికస్ 1543లో ఈ భూకేంద్ర (జియోసెంట్రిక్ థియరీ) వాదాన్ని తిరస్కరించాడు. భూమి చుట్టూ సూర్య,చంద్ర, గ్రహ నక్షత్రాది గోళాలు తిరగడం లేదన్నాడు. సూర్యుడు విశ్వానికి కేంద్రంలో వున్నాడని, అతడి చుట్టూ గ్రహాది గోళాలన్ని తిరుగుతున్నాయని, భూమి కూడా సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్న ఒక గ్రహమేననీ కోపర్నికస్ శాస్త్రీయంగా నిరూపించాడు. కోపర్నికస్ ఆధునిక భౌతిక, ఖగోళ శాస్త్రాలకు ఆద్యుడైనప్పటికి, అతని కాలం నాటికి కూడా విశ్వం ఎంత పెద్దది, ఎంత వరకు అది విస్తరించి వున్నదనే విషయాలపై సరైన అవగాహన శాస్త్రజ్ఞులకు లేదు. సౌరగ్రహ వ్యవస్థ గురించి అంచనాలు వేయడంతోనే వారు సంతృప్తి చెందారు. నిజానికి మన భారతదేశంలో విశ్వజ్ఞాన పరిశోధనకు మూఢ విశ్వాసాలు అడ్డు వచ్చాయి. ఇప్పటికి కూడా వీళ్లు చంద్రుణ్ణి పూజిస్తున్నారు. నక్షత్రాలను, గ్రహాలను భూ కేంద్ర సిద్ధాంతంతో చూస్తున్నారు. ఈ నక్షత్రాలు నిశ్చలంగా, స్తబ్ధంగా వున్నాయా? లేవు. సూర్యుని చుట్టూ గ్రహాలు తిరుగుతున్నాయి. అలా తిరగక పోతే అవి సూర్యునిలో పడిపోతాయి. అలాగే మిల్కివే కేంద్రం చుట్టూ దాని గురుత్వాకర్షణ శక్తి వల్ల నక్షత్రాలు తిరుగుతున్నాయి. లేకపోతే అవి కేంద్రంలో పడిపోతాయి. కేంద్రానికి దగ్గరలో వున్న నక్షత్రాలు అధిక వేగంతో ప్రదక్షిణం చేస్తాయి. దూరం పోతున్న కొద్దీ వాటి ప్రదక్షిణ వేగం తగ్గుతుంది.

సూర్యుడు వున్న స్థానాన్ని బట్టి అతడు మిల్క్‌వే కేంద్రం చుట్టూ సుమారు 20 కోట్ల ఏళ్ళకొకసారి ప్రదక్షిణం చేస్తున్నాడని లెక్కవేశారు. ఇంతేగాకుండా మొత్తం మిల్కివే గాలక్సీ తన చుట్టూ తాను తిరుగుతున్నది. ఆ విధంగా అది 50 కోట్ల ఏళ్ళకొకసారి ఆత్మ ప్రదక్షిణం చేస్తున్నది. ఈ శాస్త్రజ్ఞాన అధ్యయనానికి భారతీయులలో హిందూ మతోన్మాదులు




ఇప్పటికీ విశ్వజ్ఞాన రహస్య దృక్పథంలో లేరు. నరేంద్ర మోడీ చంద్రుణ్ణి తాకడాన్ని శివశక్తిగా వర్ణించడం ఆశ్చర్యంగా వుంది. ఆయన ఇంకా మూఢ విశ్వాసాల ఊబిలోనే వున్నాడు. ఏదొక విధంగా ఈ విజయాన్ని మతోన్మాదం ఖాతాలో వేయాలని చూస్తున్నాడు. నిజానికి ఈ 3వ చంద్రయాన్ విజయం చార్వాకులకు, సాంఖ్యులకు చెందుతుంది. ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షించిన విక్రమ్ ల్యాండర్, అందులోని ప్రగ్యాన్ రోవర్... అక్కడ పని చేసేది ఒక్కపూట (పగలు) మాత్రమే! అయితే చంద్రుడిపై ఒకపూట - భూమిపై 14 రోజులకు సమానం. జాబిల్లిపై ఇప్పటికే సూర్యోదయం అయింది. 14 రోజుల పాటు (భూమిపై లెక్కల ప్రకారం) వెలుగు కొనసాగుతుంది. అప్పటివరకూ ప్రగ్యాన్‌లలోని వ్యవస్థలు సమర్థంగా పనిచేస్తాయి. చంద్రుడిపై పగటిపూట విపరీతమైన ఎండ (సుమారు 170 డిగ్రీల సెల్సియస్) వుంటుంది. అందుకు పూర్తి విరుద్ధంగా రాత్రివేళ ఉష్ణోగ్రతలు -180 డిగ్రీల సెల్సియస్ వరకూ పడిపోతాయి. అలాంటి స్థితిలో ల్యాండర్, రోవర్‌లలోని వ్యవస్థలు పనిచేయడం దాదాపు అసాధ్యం. ఒకవేళ చలిని తట్టుకొని 14 రోజుల తర్వాత మళ్లీ ఎండ రాగానే అవి పనిచేస్తే అది బోనస్ అవుతుంది. నిజానికి ఈ స్థితికి రావడానికి ఇస్రో సంస్థ అనేక అడ్డంకులను అడ్డుకుంది. ఈ విజయానికి శాస్త్రజ్ఞులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిజానికి నాలుగేళ్ల కిందట చంద్రయాన్-2లో రఫ్ బ్రేకింగ్ తర్వాతి దశలో (కెమెరా కోస్టింగ్) తీవ్రంగా ఇబ్బందిపడింది. అల్గారిథమ్ గందరగోళానికి గురైంది. దీంతో ఈసారి 'రఫ్ బ్రేకింగ్' పూర్తవగానే తీవ్ర ఉద్విగ్న పరిస్థితి కనిపించింది. కానీ ఎలాంటి లోటు పాట్లకు లోను కాకుండా... అన్ని వ్యవస్థలూ సక్రమంగా పని చేయడంతో యాటిట్యూడ్ హోల్ట్, ఫైన్ బ్రేకింగ్ దశలను విక్రమ్ సాఫీగా దాటేసింది. దాంతో చంద్రయాన్-3 విజయభేరి మోగించడం దాదాపుగా ఖాయమైంది. శాస్త్రవేత్తలు చప్పట్లు కొడుతూ హర్షద్వానాలు తెలిపారు. వారి ముఖాలు వెయ్యి ఓల్టుల బల్బుల్లా వెలిగిపోయాయి. నాలుగేళ్ల కిందట తృటిలో చేజారిన లక్ష్యాన్ని సాధించామన్న విజయ గర్వం తొణికిసలాడింది. ఇక ఆ తర్వాతి ప్రక్రియ ఓ లాంఛనంగా కొనసాగింది. విక్రమ్ నెమ్మదిగా కిందకు దిగడం.. సురక్షితంగా జాబిల్లి ఉపరితలాన్ని తాకడం... అంతరిక్ష రంగంలో భారత సరికొత్త విజయాన్ని సువర్ణాక్షరాలతో లిఖిస్తూ రీవిగా నిలబడడం, అన్నీ క్షణాల్లో జరిగిపోయాయి. చంద్రుడి నేలను ల్యాండర్ తాకగానే.. యావత్ భారతావని పులకించిపోయింది. ఇస్రో మిషన్ కంట్రోల్ కేంద్రంలో శాస్త్రవేత్తలు చిన్నపిల్లల్లా మారి కేరింతలు కొట్టారు. చంద్రయాన్-2 నుండి చంద్రయాన్-3 ప్రయాణం చేయడానికి శాస్త్రవేత్తలు చేసిన కృషి అపారమైనది. ఇందులో మహిళా శాస్త్రజ్ఞులు వుండటం కొత్త వెలుగు. ఎందుకంటే మహిళా శాస్త్రజ్ఞులకు ఓపిక, ఓర్పు ఎక్కువ. వారు శాస్త్ర రంగంలోకి ప్రవేశించిన తరువాత శాస్త్ర రంగం విస్తృతమైనది అనక తప్పదు. ఇస్రోలో పనిచేసిన శాస్త్రజ్ఞులు అందరూ కూడ మొదటి నుండి సరైన బడ్జెట్ లేక, సరైన ప్రోత్సాహకాలు లేక, సరైన యంత్ర పరికరాలు లేక, సరైన జీతాలు లేక ఎంతో బాధపడ్డారు. వాటిని అన్నింటిని అధిగమించడానికి కొన్ని శతాబ్దాలు పట్టినది. నిజంగా మన భౌతిక శాస్త్రం ఈనాటిది కాదు అతి ప్రాచీనమైనది. చార్వాకులు, సాంఖ్యులు, వైశేషకులు, న్యాయదర్శనదారులు, భారతదేశంలోని భౌతిక, తాత్విక శాస్త్ర జ్ఞానానికి పునాది వేసారు. మనము వారందరిని విస్మరిస్తూ వచ్చాము. ఆ శాస్త్ర జ్ఞానాన్ని పక్కకునెట్టి మనము పుక్కిటి పురాణాలను నెత్తికెత్తుకు తిరిగాము. అందుకే మనం సూర్యుని నుండి భూమి విడివడిన ఒక శకలంలా గుర్తించలేకపోయాము. మనవాళ్ళు సూర్యుణ్ణి, చంద్రుణ్ణి దేవతలు అంటారు. నది, నదాలను, సముద్రాలను దేవతలు అని పూజిస్తాము. ఇప్పటికి ఈ చంద్రయాన్-3 చంద్రుని మీద కాలుపెట్టిన చంద్రుణ్ణి దేవుడుగా పూజించేవారు వున్నారు. అందుకు కారణం అజ్ఞానం. పురాణా కథలు మత బోధనలు చేయడానికి వందల కేంద్రాలు వున్నాయి కాని, జ్ఞాన బోధకు పీఠాలు లేవు. చివరికి విశ్వవిద్యాలయాలలో కూడ మత బోధనలకు ద్వారాలు తెరిచారు. ఈనాడు అన్ని దేవాలయాలలో అనంతమైన సంపద వుంది. ఈ అనంతమైన సంపదతో ఏ కొంత కూడా శాస్త్ర జ్ఞానాభివృద్ధికి వినియోగం కావడం లేదు. కేవలం "600" కోట్లు మాత్రమే ఈ ప్రయోగానికి వాడాము. అదే మనం అయోధ్యలో రామ మందిరానికి, తిరుపతిలో వెంకటేశ్వరస్వామి దేవేరితో 'ఊరికే తటకాలు నిర్మించడానికి, శైవ దేవాలయాలలో వేల లీటర్ల పాలు లింగాల మీద గుమ్మరించడానికి మనం డబ్బును కుమ్మరిస్తున్నాము. ఇంకా మనం విశ్వంలో తెలుసుకోవలసిన అనేక విషయాల పట్ల మనం అప్రమత్తంగా లేము. ఇప్పుడు అనంత విశ్వంలోకి మనం విస్తరించాలి అంటే ప్రపంచ శాస్త్ర జ్ఞానాన్ని భారతదేశానికి తెచ్చుకోవాలి. విశ్వ నిర్మాణంపై అనేక వాదాలు వున్నాయి. విశ్వం అనంతంగా విస్తరిస్తూనే వుంటుందని జార్జి గయోన్ అనే శాస్త్రవేత్త సిద్ధాంతం ప్రకారం ఒకప్పుడు విశ్వం ముకులిత స్థితిలోనే వుండేది. కాని ప్రేలుడు జరిగిన తరువాత మాత్రం విశ్వం అనంతంగా విస్తరిస్తూ పోవడం మొదలు పెట్టింది. దూరం పోతున్న కొద్దీ గెలాక్సీల వేగం పెరుగుతన్నది కదా? వాటి పలాయన వేగం వాటి మధ్య గ్రావిటేషనల్ శక్తి కంటే ఎంతో హెచ్చుగా వున్నది. అందువల్ల వాటి వేగం తగ్గదు అని తిరిగి చేరువగా రావడం కుచించుకు పోవడం అనేది ఇక ఎంత మాత్రం జరగదు. ఇంత వరకు అది ఎలా జరిగిందో జరిగింది. ఇక ముందు మాత్రం అది జరగదు. గెలాక్సిల పలాయన వేగం ఇంకా ఇంకా పెరుగుతూనే వుంటుంది. విశ్వం అనంతంంగా విస్తరిస్తూనే వుంటుంది. కొంత కాలానికి మనకు సమీపంలోని కొన్ని గాలాక్సీలు తప్ప మిగిలినవన్ని మనకు ఊహాకు కూడా అందనంత దూరానికి వెళ్ళిపోతాయి. నిజానికి విశ్వం విస్తృతమవుతుంది. ఇప్పుడు కావలసింది భారదేశానికి విస్తృతమయిన ల్యాబులు, పరికరాలు మనము అందించాలి. 23న జరిగిన అద్భుతం చంద్రయాన్-3 ప్రయోగాన్ని అన్ని కాలేజీలు, విశ్వవిద్యాలయాల విద్యార్థిని విద్యార్థులు వీక్షించడమే కాక, పరవశించటమే కాక అనేక ప్రశ్నలు సంధించారు. అంటే భారతదేశంలో వుండే విద్యార్థులలో శాస్త్రజ్ఞాన జిజ్ఞాస వుంది. దానికి తగినట్టుగా పాఠశాలల్లో, కాలేజీలలో, విశ్వవిద్యాలయాలలో ల్యాబ్స్ లేవు, దేవాలయాలు కట్టడం తగ్గించి శాస్త్రజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తే పిల్లలలో ఫోన్ అడిక్షన్, మందు అడిక్షన్స్ తగ్గిపోతాయి. నిజానికి చంద్రుని దగ్గరికి కాకుండా అన్ని గ్రహలపైకి భారతీయులు వెళ్ళే రోజు దగ్గరలోనే వుంది. కోపర్నికస్, గెలీలియోలు ఎక్కడో లేరు మన భారతీయ విద్యార్థుల్లోనే వున్నారు. నిజానికి ఆ రోజు అనగా 23-08-2023న విద్యార్థినుల కళ్ళల్లో మెరుపులు వచ్చినవి. శాస్త్రం ఒక దృశ్యీకృత జ్ఞానాన్ని మనకు అందిస్తుంది. భ్రమను పోగొడుతుంది. జ్ఞానం మేథోహితం. అది విద్యార్థినులకు ఎక్కువ. వారి మెదడులో కెమెరాలు వుంటాయి. అవి జ్ఞాన ప్రవాహ దృశ్య చిత్రణలోకి మలపగలిగితే ప్రతి విద్యార్థి ఒక సైంటిస్ట్. అవుతాడు. నిజానికి భారతీయ యువతులు విశ్వాన్ని తమ హస్తాలలోకి తీసుకొనే రోజు దగ్గరలోనే వుంది. ఎందుకంటే ప్రతి విద్యార్థిని విశ్వాంతర గమన శీలి జిజ్ఞాసులే. మనం పరికరాలు అందించాలి అంతే. భారతదేశం ప్రాచీనకాలం నుండి ఈనాటి వరకు భావవాద భౌతిక వాద యుద్ధంలో వుంది. ఈనాడు శాస్త్ర జ్ఞాన పతాకలు చంద్రగ్రహం మీద ఎగురుతున్నాయి. ఈ పతాకలు అన్ని గ్రహాల మీద ఎగిరే రోజు దగ్గరలో వుంది. డా॥ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి అప్పుడు నెరవేరుతుంది. ఆ దిశగా అడుగులు వేద్దాం.

డా॥ కత్తి పద్మారావు
దళిత ఉద్యమనేత
9849741695

## కలిసుందాం !

నే స్తమా
నిన్నా మొన్నా ప్రపంచమంతా
నిండు మానవతా సంద్రమై ఉన్నప్పుడు
నువ్వూ నేనూ దోస్తులమే
మెరుస్తూ వెలుగులు పంచే శక్తులమే
నేడూ రేపూ ప్రస్తుతమంతా
మార్కెట్ ఎడారిగా మారిన వేళ
నువ్వూ నేనూ వస్తువులం
మానవులం.. ఇసుక రేణువులం
కాస్తా తలెత్తి చూస్తే తెలిసొస్తుంది
దుస్తులకే కాదు మన మస్తిష్కాలకూ
ధరల పట్టీలు వేలాడుతున్నాయి
ఇష్టాయిష్టాల సమస్త భావాలపై
సమూహ మైకపు ప్రభావాలున్నాయి
నిన్నూ నన్నూ వేరుగా చూపే, దూరం పెంచే
అగాధాలున్నాయి.. ఆధునిక వాదాలున్నాయి
సరేలే నేస్తం, వాస్తవాన్ని చూద్దాం
నిస్తేజం వదిలేద్దాం
ఎదురు గాలిని ఒడిసి పడితే
ఇసుక రేణువులే ఎగసిపడితే
బేహారి కళ్ళు మసకబారవా?
బజారు వ్యూహాలు బేజారు కావా?!



– డా. డి.వి.జి.శంకర రావు, మాజీ ఎంపీ.

## వధూవరులను ఆశీర్వదించిన కొండూరు సుధాకర్..



తల్లాడ, సెప్టెంబర్ 2 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల లక్ష్మయ్య, రాధమ్మ దంపతుల కుమార్తె నాగమల్లేశ్వరికి వెంకటేశ్వర్లుతో వివాహం శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎర్రి నరసింహారావు, యాకూబ్ పాషా, తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీనివాసరావు,గోవిందు సురేష్, తాళ్ల అగస్టీన్, మాగంటి శ్రీను, ధరావత్ నాగరాజు, రిపోర్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి..



తల్లాడ, సెప్టెంబర్ 2 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, కోసూరు వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నాయకులు ఇండ్ల రంగారావు, గోన నరసింహారావు, తోట రాజారావు, గోన సత్యనారాయణ, సూదా శ్రీనివాసరావు, పాల్గొన్నారు.లి

## రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు హౌస్ అరెస్ట్



మేడిపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి):ఇల్లులేని పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని,బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత మాటలు చెప్పుకుంటూ, నిరంకుశ పాలన అనుసరిస్తూ పేద, బలహీన, బడుగు వర్గాలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన వారికి ఇవ్వకుండా బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే కేటాయిస్తున్నందున బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పిలుపు ఇవ్వడంతో శనివారం ఉదయం రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మరియు డివిజన్ బీజేపీ అధ్యక్షులు బండారు వెంకటరావులను పోలీసులు గృహనిర్బంధం చేశారు.దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ శ్రేణులు తెలిపారు.

## విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అసదుల్లా షెరిఫ్**



లక్షెట్టిపేట, సెప్టెంబర్ 02, ప్రజాపాలన. :విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల లో ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన సదస్సులో ముఖ్యాతిథిగా పాల్గొని మాట్లాడారు విద్యార్థులు అన్ని చట్టాలపై ఇప్పటినుండే అవగాహన కలిగి ఉండాలని కొన్ని సందర్భాల్లో చట్టాల గురించి తెలిసి ఉంటే బాగుంటుందని ఆయన అన్నారు అనంతరం పాటశాల /కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి పలు రకాల మొక్కలు నాటి ఇక్కడి వాతావరణం బాగుందని వీలు చూసుకొని మరొకసారి వస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ , లలిత కుమారి వైస్ ప్రిన్సిపాల్ , కే. మహేశ్వర్ రావు పాఠశాల కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎపుడిస్తారు..?

## వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డా, సురభి శ్రీధర్.





రామగుండం, సెప్టెంబర్ 02, ప్రజాపాలన: రామగుండం నియోజకవర్గంలోఅర్హులైన నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఎపుడు ఇస్తారో స్పష్టం చేయాలని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈమేరకు శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.
గతంలో రామగుండం నియోజకవర్గం లోని అర్బన్ రూలర్ ఉంటున్న నిరుపేద ప్రజలు 2016 లో ఆన్లైన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు లు చేసుకోవాలని కోరడం జరిగిందని తెలిపారు. మొత్తం 11 వందల మంది దరఖాస్తు చేసుకోగా, 160 మందికి మాత్రమే డ్రా నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.ఐతే మిగిలిన వారి పరిస్తితి ఏమిటని ప్రశ్నించారు.
లబ్ది దారులకు సరిపడా ఇండ్లేవి..? చేసింది గోరంత అయితే చెప్పుకు నేది కొండంతా ఉందని తెలంగాణ ప్రభుత్వం గొప్ప లు తప్ప ఆచరణ లో శూన్యం అని విమర్శించారు., వేలలో లబ్ది దారులు ఉంటే 4వందల డబుల్ బెడ్రూం ఇండ్ల ను మాత్రమే నిర్మించి అవికూడా పంపిణీ చేయ కుండా పేదల మనోభావాలతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించాడు. మళ్లీ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత అధికారులు చెప్పడంతో గతంలో అర్హులైన లబ్ధిదారుల తో పాటు కొత్తగా నిరుపేద ప్రజలు మళ్లీ ఆన్లైన్ చేసుకోవడం జరిగిందని, 2016లో జరిగిన సంఘటనలు 2023 మళ్లీ పునరావృతం అవుతుందని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకొని పేద ప్రజల ఆశలతో రాజకీయం చేయకుండా అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందేలా చూడాలని కోరారు.

## మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా కరివేద దుర్గా భవాని



మధిర రూరల్ సెప్టెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మండల కాంగ్రెస్ కార్యాలయంలో మండల మహిళా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా లికరివేద దుర్గా భవానిలి నియమితులయ్యారు. ఈ నియమాక పత్రాన్ని జిల్లా మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా లికరివేద దుర్గా భవానిలి మాట్లాడుతూ టీఆర్ఎస్ వైఫల్యాలను ఎత్తి చూపుతూ, ప్రజా సమస్యలపై ఆందోళనలు చేపడుతూ, మండలం లో కాంగ్రెస్ పటిష్టతకు పనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీ ని గెలిపించటానికి కృషి చేస్తానని తెలిపారు. తనను మండల మహిళ అధ్యక్షురాలిగానియమించినందుకు శాసనసభ్యులు, మల్లు భట్టి విక్రమార్క ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిచావా వేణులి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్‌లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదార బాలరాజులి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్‌లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చిరామయ్యలి కిసాన్ సెల్ అధ్యక్షుడు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిబాణావత్ వెంకటరమణా నాయక్‌లి సేవాదళ్ అధ్యక్షుడు లిఆదూరి శ్రీనివాస్‌లి కాంగ్రెస్ పార్టీ నాయకులు లిపారుపల్లి విజయ్ కుమార్‌లి సొసైటీ డైరెక్టర్ లిపత్తేపరపు సంగయ్యలి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్రా ఉద్దండయ్యలి సోషల్ మీడియా కోఆర్డినేటర్ లిషేక్ జహంగీర్, ఆదిమూలం శ్రీనివాసరావు, కరివేద రాంబాబు పాల్గొన్నారు

## ఉప్పల్ నియోజకవర్గంలో 500 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ





మేడిపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా డివిజన్ సాయి బాబా నగర్, శ్రీ రామ్ నగర్లో నిర్మించిన డబుల్ బెడ్రూం 500 ఇండ్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్ రెడ్డి, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మాట్లాడుతూ దశల వారీగా డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేస్తామని, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేసినట్లు ,అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ అందజేస్తామని తెలిపారు.దశల వారీగా డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేస్తామని, తొలి దఫా ఉప్పల్ నియోజకవర్గంలో 500 ఇండ్లను పంపిణీ చేసామని. ఇప్పటికే నిర్మించి ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను 10 లేదా 15 రోజులకోసారి లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు.ఆ తర్వాత గృహలక్ష్మి పథకం కింద పేదవారికి ఇంటి నిర్మాణంలో సాయంఅందజేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయిస్తున్నట్లుగా చెప్పారు. తొలి దశలో ఇండ్లు రాలేవని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. లబ్ధిదారులను సమావేశ వేదికల వద్దకు తీసుకువచ్చేందుకు ప్రత్యేక ఏర్పాటు చేసినట్లుగా వివరించారు. డబుల్ బెడ్ రూమ్ మంజూరు పత్రాలను అందుకున్న లబ్ధిదారులకు గృహప్రవేశం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకట్రావు, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, ఆర్డిఓ శ్యాం ప్రసాద్, ఎమ్మార్వో లు వెంకట్ నరసింహారెడ్డి, మతిన్,నోడల్ ఆఫీసర్లు ఉపేందర్ రెడ్డి, కాప్రా, ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు ముకుంద రెడ్డి, శ్రీనివాస్, హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## యువతి వివాహానికి బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం



మేడిపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ కు చెందిన దేవి అనే అమ్మాయి తల్లి తండ్రులు మృతి చెందడం జరిగింది.ఆవె వివాహాం వున్నందున ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సైనిక్ పూరిలోని తన కార్యాలయంలో అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా దేవి మాట్లాడుతూ తనకు ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బోదాసు లక్ష్మి నారాయణ, శ్రీశైలం యాదవ్,శ్రీను,అజిత్, ముత్యం రాజు,దీపక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ జల్లిపల్లి




అశ్వారావుపేట మండలం పేరాయగూడెం గ్రామపంచాయతీ నందు గల అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు పౌష్టికాహారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యంపీపి శ్రీరామ మూర్తి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం అన్నీ రకాల సదుపాయాలను కల్పిస్తుందని వాటిలో భాగంగానే బాలమృతం,కోడి గుడ్లు,పాలు, చిరు ధాన్యాలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అనీ పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి ఆరోగ్య వంతమైన ఆహారాన్ని తీసుకోవాలని,ఎక్కువగా ఆకుకూరలు,చిరుధాన్యాలపండ్లను తీసుకోవాలని, శరీరానికి కావలసిన ఐరాన్, ప్రోటీన్స్ గల ఆహారాన్ని తీసుకుంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని,అంగన్వాడి టీచర్స్ చెప్పేది జాగ్రత్తగా పాటిస్తే మంచి ఆరోగ్యవంతమైన బిడ్డకి జన్మనివచ్చని అయన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు పిల్లల పట్ల గర్భిణుల పట్ల తీసుకునే శ్రద్ధకు వారిని అభినందించిన ఎంపీపీ శ్రీరామమూర్తి, అనంతరం గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ సిబ్బంది ఎంపీపీ గారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సిడీపీవో రోజా రాణి, సూపర్వైజర్ విజయలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో గ్రీన్ కలర్ డే




మధిర సెప్టెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో ఆత్కూర్ గ్రామంలో స్థానికశ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో ఘనంగా గ్రీన్ కలర్ డే నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ బి. అంజన బాబు మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఇందుకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చందు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా అమరేశి ప్రమీల ఎన్నిక



బోనకల్, సెప్టెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి :మండల మహిళా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా అమరేశి ప్రమీల నియమితులయ్యారు.ఈ నియమాక పత్రాన్ని జిల్లా మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య శనివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా అమరేశి ప్రమీల మాట్లాడుతూ బీఆర్ఎస్ వైఫల్యాలను ఎత్తి చూపుతూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.తనను మండల మహిళ అధ్యక్షురాలిగా నియమించినందుకు మధిర నియోజకవర్గ శాసనసభ్యులు,సిఎల్పీ నాయకులూ మల్లు భట్టి విక్రమార్కకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు,కో ఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దిన్,యూత్ నాయకుడు భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీపై అవగాహన అవసరం

హైదరాబాద్ ( మీర్ పేట్): స్థానిక తీగల కృష్ణా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల లో ఆన్‌లైన్ సోషల్ నెట్‌వర్క్‌లలోని గోప్యత భద్రతా సమస్యలు అనే అంశం పై రెండు రోజుల అంతర్జాతీయ సెమినార్ జరిగింది. మొబైల్ పరికరాల సర్వవ్యాప్తితో డిజిటల్ పరివర్తన సాంప్రదాయ నెట్‌వర్క్ పరిధులను నాశనం చేస్తోందన్నారు. సభ్యతగల సమాజంలో జీవించే హక్కు , వ్యగ్తిగత సమాచార గోప్యత బిల్లు రక్షించే విధంగా ఉండాలని డా కె శిరీష కోరారు. డా ఉపేంద్ర రావు గారు సైబర్ సెక్యూరిటీ సీనరియో సర్వైవల్ గురించి మాట్లాడారు. బ్యాంకింగ్ రంగంలో భద్రత గురించి అలాగే సిమ్లెస్ ట్రాన్సక్షన్స్ గురించి ప్రస్తావించారు. మాల్వేర్ మొత్తం, ర్యాన్సమ్వేర్ మొబైల్ క్లౌడ్ మాల్వేర్‌లలో గ్లోబల్ సైబర్ అటాక్ ట్రెండ్‌లను చెక్ పాయింట్ రీసెర్చ్ ఈ సంవత్సరాంతంలో సైబర్ దాడుల పట్ల విశ్లేషణను అందిస్తుంది. షాడో హామర్ దాడిలో, దాడి చేసేవారు అసూస్ లైవ్ అప్‌డేట్ యుటిలిటీలో




హానికరమైన కోడ్‌ను అమర్చి, తద్వారా మిలియన్ల కొద్దీ రిమోట్ కంప్యూటర్‌లలో బ్యాక్‌డోర్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి వారిని అనుమతించారు. డా కార్తికేయ శర్మ మాట్లాడుతూ ఫిషింగ్ అనేది ఒక ప్రసిద్ధ సైబర్ అటాక్ టెక్నిక్, అధునాతన సామాజికంగా రూపొందించబడిన ఎగవేత పద్ధతులు ఎక్కువ ఫ్రీక్వెన్సీతో ఇమెయిల్ భద్రతా పరిష్కారాలను దాటవేస్తున్నాయి. ఎవాసివ్ ఇమెయిల్ స్కామ్‌లలో ఎన్‌కోడ్ చేసిన ఇమెయిల్‌లు, ఇమెయిల్ బాడీలో పొందుపరిచిన సందేశం యొుక్క చిత్రాలు, అలాగే హెచ్టిఎంఎల్ క్యారెక్టర్ ఎంటిటీలతో సాదా వచన అక్షరాలను మిళితం చేసే సంక్లిష్టమైన అంతర్లీన కోడ్ ఉంటాయి. బ్యాంకుల మొబైల్ అప్లికేషన్‌ల పెరుగుతున్న వినియోగానికి సంబంధించి, బాధితుల బ్యాంక్ ఖాతాల నుంచి చెల్లింపు డేటా, ఆధారాలు, నిధులను దొంగిలించే సామర్థ్యం ఉన్న మాల్వేర్ ముప్పుగా మారిందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా వెంకట మురళీ మోహన్ మాట్లాడుతూ విస్తారమైన వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం, డేటాను దుర్వినియోగం కారణంగా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. డా అనురాధ డిప్యూటీ కమిషినర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ సోషల్ నెట్‌వర్క్‌లు భారీ మొత్తంలో వ్యక్తిగత సమాచారాన్ని నిల్వ చేస్తాయి, వాటిని హ్యాకర్లకు ఆకర్షణీయమైన లక్ష్యాలుగా మారుస్తున్నారు. డేటా ఉల్లంఘనలు వినియోగదారు పేర్లు, పాస్‌వర్డ్‌లు, ఇమెయిల్ చిరునామాలు మరిన్నింటితో సహా వినియోగదారు డేటా బహిర్గతం కావడానికి దారితీయవచ్చు. సోషల్ నెట్‌వర్క్‌లు కంటెంట్ ప్రకటనలను వ్యక్తిగతీకరించడానికి వినియోగ దారు డేటాను సేకరిస్తాయి. అయినప్పటికీ, ఇది టార్గెటెడ్ అడ్వర్టైజింగ్, మానిప్యులేషన్ అవుతున్నాయని తెలిపారు. తమ రాచకొండ పరిధిలో 42 పోలీస్ స్టేషన్లలో 84 మంది సైబర్ వారియర్లను నియమించినట్లు తెలిపారు. మెరుగైన సమాజం కొరకు ప్రజలు, సంస్థలు సహకారం అవసరమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ తీగల కృష్ణ రెడ్డి గారు ప్రసంగిస్తూ కళాశాలలో సామాజిక అంశాల పట్ల చొరవ చూపడం అభినందించదగ్గ విషయమన్నారు. రానున్న రోజుల్లో సైబర్ సెక్యూరిటీ పై ప్రత్యేక విభాగాన్ని ఏర్పరచనున్నట్లు తెలిపారు. కళాశాల డీన్ బి శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ కెవికె మదన్ కుమార్ ప్రసంగించారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



ఎర్రుపాలెం ఆగస్టు 2 ప్రజాపాలన ప్రతినిధి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఎర్రుపాలెం మండల పర్యటనలో భాగంగా ఇనగాలి గ్రామం నుంచి 20 కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నుంచి బి ఆర్ ఎస్ పార్టీలోకి శనివారం సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కెసిఆర్ చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. పాత కొత్త కలయికతో అందరిని కలుపుకొని పార్టీని బలోపేత దిశగా నడిపించాలని కోరారు. అదేవిధంగా తక్కెళ్ళపాడు వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ సేవా రామకృష్ణ, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు పులి శిరీష, పార్టీ అభిమానులు సర్పంచులు ఎంపీటీసీలు సానుభూతిపరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## బోడుప్పల్ 3వ డివిజన్లో రూ 25.5 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మేడిపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్ల 3వ డివిజన్లో రూ 25.5 లక్షలతో పలు అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు రంగా బ్రహ్మన్న గౌడ్ లతో కలిసి మేయర్ సామల బుచ్చిరెడ్డి శంకుస్థాపన చేశారు. డివిజన్లోని ఆర్టీసీ కాలనీలో రూ 5.50 లక్షలతో డ్రైనేజీ మరియు రూ 5 లక్షలతో పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయగా ప్రశాంత్ నగర్ కాలనీలో రూ 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మేయర్ కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవిగౌడ్, యువ నాయకులు కొత్త విక్రమ్ గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర స్వామి ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న ప్రభాకర్ హరీష్



మేడిపల్లి, సెప్టెంబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి): హబ్సిగూడ డివిజన్ రామంతాపూర్ గణేష్ నగర్లోని మంత్రాలయ మఠ్ రాఘవేంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, హబ్సిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కక్కిరేణి హరీష్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రమేష్, వినయ్, గిరీష్, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రవీందర్ గౌడ్ ,హబ్సిగూడ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి తదితరులు పాల్గొన్నారు.

## మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు



ఎర్రుపాలెం ఆగస్టు 2 ప్రజా పాలన ప్రతినిధి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలను స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయము నందు మండల అధ్యక్షులు వేమి రెడ్డి సుధాకర్ రెడ్డి పిసిసి మెంబర్ ప్రతాపరెడ్డి భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యులు ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004లో పదవి బాధ్యతలు చేపట్టి మొదట రోజున రైతులకు ఉచిత విద్యును అందించి రాష్ట్రాన్ని రైతు రాజ్యంగా తీర్చిదిద్దారని కొనియాడారు దారిద్ర రేఖకు దిగువున నివసిస్తున్న గ్రామీణ ప్రజల కోసం ఆరోగ్య భీమా పథకాన్ని ద్వారా రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డును అందజేసిన మహానీయుడు వైయస్ అన్నారు. పేదలు ఇంటి కోసం ఇందిరమ్మ ఇల్లు గ్రామీణ పేదల కోసం భారీ సబ్సిడీతో గృహ నిర్మాణం నిర్మించిన మహా మనిషి అని అణగారిన వర్గాలకు కాలేజీ ట్యూషన్ పూర్తి రెయంబర్స్మెంట్ మరియు మైనారిటీలకు రిజర్వేషన్ ఏర్పాటు చేసినా ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి దక్కుతుంది అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రధాన కార్యక్రమం ఎన్.ఆర్.ఇ.జి.ఏ ని అమలు చేయుటలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బండారు నరసరావు,శీలం శ్రీనివాసరెడ్డి, కృష్ణారావు, జంగా ప్రసాద్ ,మల్లెల లక్ష్మణ్రావు, కంచర్ల వెంకట నరసయ్య, వెంకటరామిరెడ్డి, తలపరెడ్డి నర్సిరెడ్డి, జి బాబు, దేవరకొండ శ్రీను,గుడేటి నాగేశ్వరావు (రెబల్ )దేవరకొండ అనిల్ కుమార్, సంపత్, దేవరకొండ భూషణం, తక్కెళ్ళపాడు వెంకటేశ్వరరావు,పార్టీ అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కెట్ భవనం కూల్చివేసి మాతా శిశు ఆసుపత్రిని నిర్మిస్తాం

**ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్సే , బిఆర్ ఎస్ పాలనలో 20 ఎడ్ల వెనుకబాటు.**
**మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 02, ప్రజాపాలన. రాబోయే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే అని ,తాను ఎమ్మెల్యేగా గెలిచిన కొద్దిరోజుల్లోనే ఐబీలో నిర్మిస్తున్న మార్కెట్ భవనం కూల్చివేసి అక్కడ మాతా శిశు ఆసుపత్రిని నిర్మిస్తానని, అందుకు నిబంధనలను సైతం ఉల్లంఘిస్తానంటు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మంచిర్యాల లోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం లో బీఆరెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని తెలిపారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే బతుకులు బాగుపడతాయనే భావనతో ఉన్నారని తెలిపారు. బిఆర్ ఎస్ పాలనలో మంచిర్యాల నియోజకవర్గము 20 ఏండ్ల వెనుకబాటును ఎదుర్కొందని అన్నారు. అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజాధనం దుబారా, ప్రజలకు వృధాగా పనులు నిలిచిపోయాయని అన్నారు. తాను ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికి ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజలకు సేవ చేశానని తెలిపారు. ప్రజల మేలు కోసం తాను చేసిన పోరాటాలు గుండాయిజం అయితే అందుకు సమ్మతిస్తానని అన్నారు.

**కాంగ్రెస్ పార్టీ లో చేరికలు**

మంచిర్యాల, లక్షెట్టిపేట మండలాలకు చెందిన బీఆరెస్ నేతలు శనివారం మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. మంచిర్యాల కు చెందిన సుధమల్ల అశోక్ తేజ, హమాలివాడకు చెందిన ఈసంపల్లి భాస్కర్, లక్షెట్టిపేట మండలం గుల్లకోటకు చెందిన మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్య తన సన్నిహితులు దాదాపు 300మంది కాంగ్రెసులో చేరారు. ఈమేరకు ప్రేమ్ సాగర్ రావు వారికి కండువాలు కప్పి కాంగ్రెసులోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని ప్రేమ్ సాగర్ రావు అన్నారు. బీఆరెస్ పై విరక్తి చెంది పార్టీలోకి వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది తెలిపారు.

## పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా తల్లాడలో రక్తదానం..

**ప్రారంభించిన అధ్యక్షులు తెనాలి దినేష్..**



తల్లాడ, సెప్టెంబర్ 2 (ప్రజా పాలన న్యూస్): జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను శనివారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని జనసేన తల్లాడ మండల అధ్యక్షులు తెనాలి దినేష్ ప్రారంభించారు. మొత్తం 40 మంది రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. తొలుత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తల్లాడ పట్టణంలో భారీగా యువకులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు దినేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆయన జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో జనసేనకు తెలంగాణలో మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షులు పిన్నిశెట్టి కృష్ణయ్య, కమిటీ సభ్యులు శివరామకృష్ణ, అపర్ణ కేశవ్, బాలాజీ వరికోల్లి కళ్యాణ్, షేక్ నాని పాల్గొన్నారు. రక్తదానం చేసిన రక్త దాతలు వంశీ, శ్రీకాంత్ తోట, శివ ఎక్కిరాల ,హరీష్, వేణు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## పైలెట్ రోహిత్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఖరారు చేయడంతో తాండూరు లో భారీ ఊరేగింపు

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి భారతీయ రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి కి రాష్ట్ర క్యాబినెట్ మంత్రి అదేవిధంగా శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఖరారు చేయడంతో తాండూరు లో భారీ ఊరేగింపు ఆది వారం రోజు జరుగుతున్న తాండూర్‌పట్టణ అధ్యక్షులు నయుం అప్పు ఒక ప్రకటనలో తెలిపారు. 10 గంటలకు విలేమను స్కూల్ నుండి ప్రారంభమై 12 గంటలకు సమీపంలో బహిరంగ సభ జరుగుతుందని బహిరంగ సభలో ముఖ్య వ్యక్తులు రాష్ట్ర గనుల సమాచార శాఖ మంత్రి పి మహేందర్ రెడ్డి ,చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి కార్యకర్తలు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనాలని తదితరులు ప్రసంగిస్తారని,ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొంటారని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికిశాసనసభ్యులుప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. మధ్యాహ్నం రెండు గంటలకు జూనియర్ కళాశాల మైదానంలో భోజన కార్యక్రమం ఉంటుందని అధిక సంఖ్యలో హాజరుకావాలని తాండూర్ పట్టణ అధ్యక్షులు అప్పునయుం ఒక ప్రకటనలో తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన నారపోగు దీప్తి..



తల్లాడ, సెప్టెంబర్ 2 (ప్రజా పాలన న్యూస్):సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నారపోగు దీప్తి పలు వివాహ కార్యక్రమాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం ముష్టి బండ గ్రామంలో చీమల రామారావు శ్రీమతి కుమారి దంపతుల కుమారుడు విజయకుమార్ వివాహ వేడుకలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంటే కేశవ గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేష్, విద్యార్థి విభాగవ అధ్యక్షులు సురేష్ గౌడ, బంగారం బి సి సంఘం మహిళా అధ్యక్షులు బడుగు సత్యవతి పాల్గొన్నారు.

## గాంధీభవన్లో మాజీ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిలో పాల్గొన్న మల్లు భట్టి విక్రమార్క



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి:జనహృదయనేత, పేద ప్రజల పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా ఈరోజు గాంధీభవన్లో వారికి ఘన నివాళి అర్పించారు.ఆయన పాలన రామరాజ్యం తలపించెను..ప్రజలంతా సకల సౌభాగ్యాలతో విలసిల్లెను.పేదల కోసం చివరి శ్వాస వరకు పరితపించిన నాయకుడు డా.వైఎస్ రాజశేఖరరెడ్డిసంక్షేమమే ప్రధాన ఎజెండా గా కార్యకర్తలే సైనికులుగా,కాంగ్రెస్ పార్టీయే ప్రాణంగా పని చేసిన గొప్ప నాయకుడు వైఎస్ సంక్షేమ పథకాల రారాజు,అలుపెరుగని పథకాల నిర్మాత..ఆయన అడుగులో అడుగై, ఆయన ప్రజాప్రస్థానం లో బాగమైనందుకు గర్వపడుతున్నాముప్రజా సంక్షేమమే శ్వాసగా పాలన సాగించారు.ముచ్చటైన పంచెకట్టుతో, నిలువెత్తు తెలుగుదనంతో ఎన్నటికీ మరుపురాని నాయకుడు ఆ మహానేత వైయస్ఆర్. ప్రజల గుండెల్లో కొలువైన ఆ మహానేత....చెదిరిపోని చిరునవ్వు ఆయన సొంతం..ప్రజలకు మేలు చేయాలనేది ఆయన పంతం...పరిపాలన లో ఆయనది ఒక నవశకం..ఒక ప్రయాణం మిగిల్చింది మాకు తీరని శోకం...ఉమ్మడి రాష్ట్రంలో మేటి నాయకుడు, ప్రజాబంధావుడు, మరుపురాని మహానేత డా.వైఎస్ రాజశేఖరరెడ్డి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పిస్తున్నాము... ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, పాల్వాయి స్రవంతి, ఈసీ శేఖర్ గౌడ్ మామ మరియు వివిధ నియోజకవర్గాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు



మధిర సెప్టెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాటీ పరిధిలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు మధ్య నిర్వహించిన పార్టీ అభిమానులు దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14 వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మహత్తరమైన కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్మనీయంగా నిచిపోయిన మహానుభావుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఈ సందర్భంగా గుర్తు చేశారువైయస్సార్ మరణించి చాలా సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ప్రతి పేదవాడి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహా నాయకుడని కొనియాడారు.ప్రజా సేవే శ్వాసగా-ప్రజా సంక్షేమమే ధ్యానగా రాజకీయాల్లో విశ్వసనీయతకి సరికొత్త అర్థంచాటి ప్రజాప్రయోజనాలే పరమావధిగా పనిచేసిన ప్రజాసేవకుడు అట్టడుగు వర్గాల అభ్యున్నతికై కృషిచేసిన మహనీయుడు కులమతాలక తీతంగా పాలనందించిన పరమయోధుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణుమండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మున్సిపాటీ కౌన్సిలర్ కోన ధని కుమార్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంప్ల చంటి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్ల విజయకుమార్ సర్పంచ్ మదార్ సాహెబ్ సొసైటీ డైరెక్టర్ పత్తపరపు సంగయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు షేక్ బాజీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్ర ఉద్దండయ్య కాంగ్రెస్ నాయకులు సంపసాల రామకృష్ణ, మాగం ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాసరావు యన్నం కోటేశ్వరరావు, పగిడిప్ల డేవిడ్, జాకీర్ హుస్సేన్, గౌసుద్దీన్, నూర్ మొహమ్మద్ గుండె వెంద బాలాజీ, రెంటప్ల కోటయ్య, మోచెర్ల సురేష్ మొదలగువారు పాల్గొన్నారు

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో అనాధ ఆశ్రమంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



మధిర సెప్టెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోజనసేన పార్టీ అధ్యక్షులు పవర్ స్టార్.. పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగానియోజకవర్గ జనసేన పార్టీలి ఆధ్వర్యంలో ఆర్కే ఫౌండేషన్ వారి వృద్ధాశ్రయంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు లిఅన్నదాన కార్యక్రమంనులి నిర్వహించారు. వృద్ధాశ్రయంలో ఉన్న వృద్ధులకు కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు మరియు అన్నదానం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా మోదుగు రమ్య మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఈ రకంగా వృద్ధులు మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు, అదేవిధంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో జనసేన పోటీ చేస్తుందని జనసేన అభిమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీమతి మోదుగు రమ్య, అనంత శివరామకృష్ణ, పగడాల పవన్, పుచ్చా నాగబాబు, కంభంపాటి నాగసాయి మరియు జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మహెూన్నతమైన అన్నదానం నిర్వహించిన పవన్ కళ్యాణ్ అభిమానులకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కే కృతజ్ఞతలు తెలియజేశారు.

## మధ్యం సేవించి వాహనాలు నడపరాదు: ఎస్సై సురేష్



ఎర్రుపాలెం ఆగస్టు 2 ప్రజా పాలన ప్రతినిధి స్థానిక ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం సురేష్ ఆదేశాల అనుసారం ప్రకారం వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని వాహనదారులకు శనివారం తెలియపరిచారు ప్రతిరోజు మండలంలో డ్రంకెన్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ ఉంటాయని ఒకవేళ మద్యం తాగి వాహనాలు నడిపినచో జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని హెచ్చరించారు మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అదేవిధంగా జైలు శిక్షకు గురి కావద్దని, జైలు శిక్ష పడిన వ్యక్తులు యొక్క లైసెన్సులు కూడా సస్పెండ్ చేయడానికి ఆర్టీవో కార్యాలయానికి సిఫారసు చేయడం కూడా జరుగుతుందని ఆయన తెలిపారు. సుఖవంతమైన ప్రయాణం చేసి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను పాటించి కుటుంబ బాధ్యత కలిగి ఉండాలని క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి రావాలని ఎటువంటి ప్రమాదాలకు గురి కావద్దని ఎస్సై సురేష్ తెలిపారు.

## దగ్గుల నాగిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు..



తల్లాడ, సెప్టెంబర్ 2 (ప్రజాపాలన న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను శనివారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల లచ్చిరెడ్డి, దగ్గులు నాగిరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉండి రైతు రుణమాఫీ, 108, 104, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలు తీసుకొచ్చారని కొనియాడారు. రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు, వడ్డే రామారావు, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, చిత్తలూరు రమేష్, కోటేరు వెంకటరెడ్డి, భీమ్ రెడ్డి ముత్తారెడ్డి, వేమిశెట్టి బుచ్చిబ్బాయి, ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గంధం పుల్లయ్య




బోనకల్, సెప్టెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గార్లపాడు గ్రామానికి చెందిన గంధం.పుల్లయ్య ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఉన్నత విద్య (బీ.ఎస్సీ , బీ.ఎడ్)ను అభ్యసించి చిన్న నాటి నుంచీ కూడా సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ ,మదర్ థెరిస్సా సేవా సమితి,యువతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా వుంటు ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించాడు. వృత్తి రీత్యా ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా జీవనం సాగిస్తునే తనలోని సేవ భావాన్ని 2012 నుంచే మదర్ థెరిస్సా సేవా సమితి అనే పేరు తో అన్నదాన కార్యక్రమలు, చలివేంద్రాలు ఏర్పాటు,ముడ నమ్మక లపై అవగాహన ,సీజనల్ వ్యాధుల పై అవగాహన కార్యక్రమాలు,విద్య ను బలోపేతం చేయడానికి పేద విద్యార్థులకు నోట్ బుక్స్,బ్యాగ్స్,పంపిణీ,పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ,కరోనా విపత్కర పరిస్థితుల్లో సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ బొనకల్,చింతకాని మండలల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నాడు ఆ తరవాత బహుజన సాధికారత అనే సంస్థ ను నెలకొల్పి బహుజనుల సాధికారత కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ , అగ్ర వర్ణ పేదల , సంక్షేమం కోసం ప్రభుత్వ వ్యతిరేక విధానాల పై తన గళాన్ని వినిపిస్తు పోడు రైతుల సమస్యలు,విద్యార్థుల సమస్యల పై,దళిత,గిరిజనుల పై దాడులను వ్యతిరేకిస్తూ ,సబ్బండ సామాజిక వర్గాల సాధికారత కోసం తన వంతుగా కృషి చేస్తూ వచ్చాడు. అ తరవాత ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా ఇంచర్జ్ నల్లమోతు తిరుమల రావు సమక్షంలో ఆప్ రాష్ట్ర అధ్యక్షులు డిండీ.సుధాకర్ చేతుల మీదుగా ఆమ్ ఆద్మీ పార్టీ లో జాయిన్ అయ్యి ఆమ్ ఆద్మీ పార్టీ మధిర అసెంబ్లీ ఇంఛార్జి కన్వీనర్ గా బాధ్యతలు తీసుకున్నారు. పార్టీ ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నాడు. తద్వారా ఆమ్ ఆద్మీ జాతీయ పార్టీ ఎమ్మెల్యే కాంటెస్ట్ టెంట్ అభ్యర్థిగా బరిలో ఉండబోతున్నము అని ప్రకటించారు. మధిర ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిగా ఉండబోతున్న గంధం పుల్లయ్యను పలువురు అభినందించారు.

## ఈ నెల 9న మెగా లోకాదాలత్ విజయవంతం కొరకు స్థానిక కోర్టులో ముగిసిన సమావేశం



మధిర సెప్టెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక కోర్టు సమావేశంలో ఈనెల9 జరగబోయే జాతీయ మెగా లోకదాలతో భాగంగా జూనియర్ సివిల్ జడ్జి శ్రీ టి కార్తీక్ రెడ్డి అధ్యక్షతన క్రైమ్ మీటింగ్ జరిగింది. ఈ మీటింగులో 9వ తేదీన జరగబోయే మెగా లోకాదాలతో విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి పోలీస్ అధికారులు, న్యాయవాదులతో విపులంగా చర్చించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీ టీ కార్తీక రెడ్డి మాట్లాడుతూ మెగా లోకాదాలత సద్వినియోగం చేసుకొని కక్షిదారులతోపాటు, వాది ప్రతివాదులు తమ కేసులను రాజీపరచుకొని సుఖవంతమైన జీవితాన్ని అనుభవించ ఉంచవలెనని న్యాయమూర్తి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి ఎంఏ రెహమాన్ ,మధిర సీఐ జై.వసంత కుమార్, వైరా సీఐ .సాగర్, ఎర్రుపాలెం ఎస్సై ఎం. సురేష్, బోనకల్ ఎస్సై సాయికుమార్ ,రూరల్ ఎస్సై రఫీ, మధిర టౌన్ ఎస్ఐ రాజేష్, వైరా ఎస్సై మేడాప్రసాద్ ,తల్లాడ ఎస్ఐ పి సురేష్, ఎక్సైజ్ ఎస్సై శార్వాణి, వైరా ఎక్సైజ్ ఎస్సై కిరీటి తో పాటు ఏపీపిలు నాగలక్ష్మి , జై. భద్రయ్య తో పాటు న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, కావూరి రమేష్,కె. విజయ్ కుమార్, ఎం సతీష్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజల హృదయాల్లో ఉన్న వ్యక్తి, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి



మధిర సెప్టెంబర్ 2 ప్రజా ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక వైఎస్ఆర్ సర్కిల్లోదివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14 వ వర్ధంతి సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధినేని గూడెం పి ఎస్ ఎస్ సి చైర్మన్ కటికల సీతారామరెడ్డి వైయస్సార్ సర్కిల్ వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మహత్తరమైన కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్మనీయంగా నిలిచిపోయిన మహానుభావుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు....వైయస్సార్ మరణించి చాలా సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ప్రతి పేదవాడి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహా నాయకుడని కొనియాడారుప్రజా సేవే శ్వాసగా-ప్రజా సంక్షేమమే ధ్యాసగా రాజకీయాల్లో విశ్వసనీయతకి సరికొత్త అర్థంచాటి ప్రజాప్రయోజనాలే పరమావధిగా పనిచేసిన ప్రజాసేవకుడు అట్టడుగు వర్గాల అభ్యున్నతికై కృషిచేసిన మహనీయుడు కులమతాలకతీతంగా పాలనందించిన పరమయోధుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు

## మంచాలలో వైయస్సార్ వర్ధంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 2 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి వర్దంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో లింగం పల్లి గ్రామంలో వైయస్సార్ విగ్రహానికి పులా మాలలు వేసి ఘనంగా నిర్వహించారు అనంతరం మంచాల మండలం కేంద్రంలో ని ప్రభుత్వం వైద్య శాలలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా హాజరు అయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ హాజరఅయిఈసందర్భంగా మాట్లాడుతూ స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు మరువ లేనివి అన్నారు పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ ఆరోగ్యశ్రీ రైతులకు ఉచిత విద్యుత్ పూర్తి స్థాయిలో రుణ మాపి 108 ఇంక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజలను అన్ని విధాలుగా ఆదుకున్నగొప్ప ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర రెడ్డిప్రజలు నిన్ను ఎప్పట్టికి మారువలేము రాజన్న మా గుండెలో కొలువైన దేవుడు నువ్వు అని అన్నారు ప్రతి వైయస్సార్ అభిమాని వైయస్సార్ ఆశయ సాధన కోసం పని చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంచాలం మండలం బిసి సెల్ అధ్యక్షుడు బుర జంగయ్య గౌడ్ఇబ్రహీంపట్నం మండలం యువజన విభాగం అధ్యక్షుడు గోరెంకాల నందకుమార్ ముదిరాజ్ జిల్లా నాయకడు.దూసరి వేణు ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డిమాండ్స్ డే వేడుకలు




మడుపల్లిలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం జెండా ఆవిష్కరణ మధిర రూరల్ సెప్టెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో అజయ్ భవన్లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో డిమాండ్స్ డే ఘనంగా నిర్వహించారు ముందుగా రైతు సంఘం జెండాను సీనియర్ నాయకులు నేను నీలం చిన్న వెంకయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం రైతు సంఘంమండల అధ్యక్షులు మాట్లాడుతూ పంగ శేషగిరి రావు గారు మాట్లాడుతూ ఏకకాలంలో రుణమాఫీ పూర్తి చేయాలని రాష్ట్రంలో ఉన్న సాదా బైనామాలు సమస్యలు పరిష్కరించాలని రైతులకు సబ్సిడీపై ఎరువులు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న పట్టాదార్ పాస్ పట్టాదారు పాస్ పుస్తకాలు సకాలంలో రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు సహాయ కార్యదర్శి పెరుమాళ్ళ పల్లి ప్రకాష్ రావు రైతు సంఘం నాయకులు ఓట్ల కామేశ్వరరావు గోపాలరావు దశరథమయ్య నాగేశ్వరరావు పాలిపాటి కొండలరావు గోపి పి అప్పారావు రాత్తమ్మ తదితరులు పాల్గొన్నారు


## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం



మధిర సెప్టెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదానం దాతలు మిట్టపల్లి ప్రీతి శ్రీనివాసరావు ధర్మపత్ని పద్మ, శ్రీమాన్ ధూళిపాటి వీరయ్య చౌదరి ధర్మపత్ని కృష్ణకుమారి, కీర్తిశేషులు కాలం శశిరేఖ జ్ఞాపకార్థం వారి భర్త శ్రీమాన్ కాలం వీరభద్రం ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ శనివారం నాడు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న కమిటీ వారికి అభినందనలు తెలుపుతూ పేదలకు అన్నదానం చేయటం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలు అందరం ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వె చ్చ శ్రీనివాసరావు వేముల ఆంజనేయులు, తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# "జైలర్" ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్..!




కోలీవుడ్ సూపర్ స్టార్ తలైవర్ రజినీకాంత్ హీరోగా నటించిన లేటెస్ట్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ చిత్రం "జైలర్" ఇప్పటికీ థియేటర్స్ లో దుమ్ము లేపుతుండగా ఈ ఏడాదికి అయితే కోలీవుడ్ నుంచి హైయెస్ట్ గ్రాసర్ గా కూడా నిలిచింది. మరి ఈ చిత్రం గత కొన్ని రోజులు కితమే ఓటిటి డెబ్యూ ఎప్పుడు ఏంటి అనేది టాక్ వచ్చింది. అయితే ఇప్పుడు దీనిపై అధికారిక క్లారిటీ అయితే వచ్చేసింది అని చెప్పాలి. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకున్న దిగ్గజ స్ట్రీమింగ్ యాప్ అమేజాన్ ప్రైమ్ వీడియోలో అయితే ఈ చిత్రం పాన్ ఇండియా భాషల్లో ఈ సెప్టెంబర్ 7 నుంచే స్ట్రీమింగ్ కి వచ్చేయనుండడం కన్ఫర్మ్ అయ్యింది. అంటే నెల లోపే ఈ సినిమా ఓటిటి లో వచ్చేస్తుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో మోహన్ లాల్, శివ రాజ్ కుమార్ లు సాలిడ్ క్యామియో పాత్రల్లో నటించగా అనిరుద్ సంగీతం అందించాడు. అలాగే అనిరుద్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ వారు నిర్మాణం వహించారు.

# విజయ్ పాన్ ఇండియా.. ఇలా అయితే కష్టమే..




విజయ్ దేవర కొండ పరిచయం అవసరం లేని పేరు. సపోర్టెడ్ యాక్టర్ గా కెరీర్ మొదలుపెట్టి, ఇప్పుడు టాలీవుడ్ లో స్టార్ హీరోగా ఎదిగాడు. ముఖ్యంగా అర్జున్ రెడ్డి మూవీతో ఎక్కువ స్టార్ డమ్ సంపాదించుకున్నాడు. ఆ మూవీలో అతని యాటిట్యూడ్, నటకు అందరూ ఫిదా అయిపోయారు. ఆ మూవీ తెచ్చిన క్రేజ్ తోనే పాన్ ఇండియా స్టార్ గా ఎదిగేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టాడు. నిజానికి విజయ్ కి అర్జున్ రెడ్డి తర్వాత నార్త్ లో కూడా ఫ్యాన్స్ పెరిగిపోయారు. బాలీవుడ్ స్టార్స్ చాలా మంది తమ ఫేవరేట్ హీరో ఎవరు, ఎవరితో నటించాలని అనుకుంటున్నారు అంటే, ఎక్కువగా విజయ్ పేరే చెబుతారు. అయితే, అంత క్రేజీ ఉన్నా, ఆయన పాన్ ఇండియా స్టార్ గా మాత్రం సక్సెస్ కాలేకపోతున్నాడు. లైగర్ వంటి సినిమాలను పాన్ ఇండియా రేంజ్ లో విడుదల చేశారు. కానీ, ఆ రెండు సినిమాలు బాక్సాఫీసు వద్ద బోల్తా పడ్డాయి. ఆ రెండు దెబ్బేయడంతో, దాని ప్రభావం తాజా సినిమా ఖుషీ పై పడటం గమనార్హం. ఖుషీ మూవీని సమంత, విజయ్ ల క్రేజ్ దృష్టిలో పెట్టుకొని కేవలం తెలుగులోనే కాకుండా, అన్ని భాషల్లోనూ విడుదల చేశారు. కానీ రిజల్ట్ మాత్రం అనుకున్నట్లుగా రాబట్టలేకపోయారు. కనీసం లైగర్ మూవీకి వచ్చిన కలెక్షన్లు కూడా ఖుషీ రాబట్టలేకపోయింది. అలా అని, మూవీ ప్రమోట్ చేయలేదా అంటే చేశాడు. కేవలం తెలుగులోనే కాదు, ఇతర భాషల్లోనూ విజయ్ ప్రమోషన్స్ గట్టిగానే చేశాడు. సోషల్ మీడియాను సైతం వీలైనంత వరకు బాగానే వాడుకున్నాడు. కానీ, ఎందో నార్త్ జనాలను ఆకట్టుకోవడంలో విఫలమయ్యాడు. నిజానికి అయితే, చూసేవారేమో కానీ, ముందు రెండు సినిమాలు బోల్తా పడటంతో, ఈ మూవీ పై ఆసక్తి చూపించలేదు. తెలుగులో కానులు బాగానే రాబడుతోంది. కానీ, ఇతర భాషల్లో కనీసం 50 లక్షల షేర్ కూడా అందుకోలేకపోయింది. దీంతో, పాపం విజయ్ ఎంత ట్రై చేసినా కూడా పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ని మాత్రం సంపాదించుకోలేకపోతున్నాడు. ఏదైనా మంచి యాక్షన్ మూవీ పడితే తప్ప, విజయ్ పాన్ ఇండియా కళ నెరవేరదేమో.

# మహేష్ పై ఎంట్రీ ఫైట్ సీన్ ?



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అల్యూమినియం ఫ్యాక్టరీలో నిన్నటి నుంచి ఈ సినిమాలోని ఎంట్రీ ఫైట్ సీన్ షూట్ చేస్తున్నారు. ఈ షూట్ ఎనిమిది రోజులు వుండవచ్చు. అన్నట్టు రామ్ లక్ష్మణ్ ఈ ఫైట్ ని కంపోజ్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో మీనాక్షి చౌదరిని పూజా హెగ్డే స్థానంలో తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే, గుంటూరు కారం చిత్రంలో మీనాక్షి చౌదరి పాత్ర సెకండ్ హాఫ్ లో వస్తోందట. కాగా గుంటూరు మిర్చి యాడ్ నేపథ్యంలో ఈ సినిమా నడుస్తోంది. ముఖ్యంగా మహేష్ బాడీ లాంగ్వేజ్ కి సరిపడే సరికొత్త స్టోరీతో త్రివిక్రమ్ ఈ సినిమా కథని ప్లాన్ చేశాడట. పైగా ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. హారిక %డ% హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా మహేష్ కెరీర్లో 28వ సినిమాగా తెరకెక్కుతుంది. జనవరి 13, 2024న రిలీజ్ ఈ సినిమా కానుంది.

# ఓజీ సీక్రెట్స్ బయటపెట్టిన యాక్టర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న చిత్రాల్లో ఓజీ కూడా ఒకటి. ఇప్పటి వరకు అయితే, అధికారికంగా మూవీ టైటిల్ ప్రకటించలేదు. కానీ, వర్కింగ్ టైటిల్ గా ఓజీ ( ఓన్లీ గ్యాంగ్ స్టార్) గా పిలుస్తున్నారు. ఈ మూవీకి సుజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. గత ఐదేళ్లుగా పవన్ కేవలం రీమేక్ సినిమాలు మాత్రమే చేస్తున్నాడు. చాలా కాలం తర్వాత ఆయన నుంచి వస్తున్న స్ట్రయిట్ మూవీ ఇదే కావడం విశేషం. దీంతో, ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా, ఈ మూవీ గురించి తాజాగా కొన్ని ఆసక్తికర విషయాలను ప్రముఖ వర్సిటైల్ యాక్టర్ అజయ్ ఘోష్ రివీల్ చేశారు. ఈ ఓజీ మూవీలో అజయ్ ఘోష్ కూడా నటిస్తున్నాడట. తాను కూడా గ్యాంగ్ స్టర్ రోల్ చేస్తున్నట్లు చెప్పాడు. అయితే, ఆ రోల్ కూడా చాలా కామెడీగా ఉంటుందట. తనతో పాటు సీనియర్ నటుడు జీవా కూడా గ్యాంగ్ స్టర్ క్యారెక్టర్ చేస్తున్నారని చెప్పారు. అయితే, తాము రిటైర్డ్ గ్యాంగ్ స్టర్స్ లా కనిపిస్తామని, తమ పాత్రలు చాలా ఫన్నీగా ఉంటాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం కొద్ది రోజులు షూటింగ్ చేశామని, ఇంకా ఐదు, ఆరు రోజుల షూటింగ్ బ్యాలెన్స్ ఉందని చెప్పాడు. ఆయన చెప్పిన విషయాలను పట్టి, ఓజీ మూవీ షూటింగ్ శర వేగంగా జరుగుతుందని తెలుస్తోంది. ఈ ఓజీ సినిమాలో పవన్ సరసన ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తోంది. బాలీవుడ్ హీరో ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటిస్తున్నారు. శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం అనౌన్స్ చేసినప్పటి నుంచి మంచి హైప్ వచ్చింది. పవన్ లుక్ కూడా ఫ్యాన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంది. డీవీవీ దానయ్య నిర్మాణంలో సుజీత్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. హై-ఆక్టేన్ యాక్షన్-థ్రిల్లర్ జోనర్ లో మూవీ సాగుతుంది. వచ్చే ఏడాది అంటే 2024 సమ్మర్ లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి పవన్ గ్యాంగ్ స్టర్ ఎలా ఆకట్టుకుంటాడో తెలియాలంటే, విడుదలయ్యే వరకు ఆగాల్సిందే.

# 2002 లోనే 10 కోట్ల ఆఫర్..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఇండియాలోనే హైయెస్ట్ రెమ్యునరేషన్ తీసుకునే టాప్ 10 స్టార్ హీరోలలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కచ్చితంగా ఉంటాడు. యూత్ లో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ పవన్ కళ్యాణ్ కి ఈ స్థాయి బ్రాండ్ రావడానికి కారణం అని చెప్పొచ్చు. అయితే సినిమాలో గొప్ప నటుడిగా పవన్ కళ్యాణ్ సంపాదించుకున్న క్రేజ్ కంటే వ్యక్తిగతంగా అతని వ్యక్తిత్వంతోనే అభిమాన గణం సొంతం చేసుకున్నారు. రాజకీయాలలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ ని అభిమానించే వారి సంఖ్య ఇంకా పెరిగిందని చెప్పొచ్చు. ప్రస్తుతం రోజుకి రెండు కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటున్న ఏకైక నటుడు కూడా పవన్ కళ్యాణ్ అని చెప్పాలి. మెగాస్టార్ బ్రదర్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన పవన్ కళ్యాణ్ వరుస సక్సెస్ లతో స్టార్ గా మారిపోయాడు. పవన్ కళ్యాణ్ బర్త్ డే సందర్భంగా 2004లో ఆయన చేసిన గుడుంబా శంకర్ రీరిలీజ్ అయ్యింది. ఇదే సమయంలో గుడుంబా శంకర్ దర్శకుడు వీరశంకర్ ఇంటర్వ్యూ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో వీర శంకర్ పవన్ కళ్యాణ్ ని ఉద్దేశించి చేసిన కామెంట్స్ ఇప్పుడు ఫ్యాన్స్ కి ఇంటరెస్ట్ క్రియేట్ చేశాయి. 2002లో పవన్ కళ్యాణ్ కి 10 కోట్లు రెమ్యునరేషన్ ఇస్తామని ప్రొడ్యూసర్స్ ఆఫర్ చేసేవారని అన్నారు. అప్పటికి సూపర్ స్టార్ రజినీకాంత్ కి కూడా ఆ స్థాయిలో రెమ్యునరేషన్ లేదని తెలిపారు. అయితే పవన్ కళ్యాణ్ మాత్రం రెమ్యునరేషన్ గురించి ఎప్పుడూ ఆలోచించేవారు కాదని, ఇష్టానుసారంగా సినిమాలు కమిటయ్యేవాడు కాదు. నిత్యం ఆధ్యాత్మిక చింతనలో ఉండేవారు. అలాగే సెలక్టివ్ గానే మూవీస్ చేస్తూ ఉండేవాడు. మొదటి నుంచి అతని వ్యక్తిత్వం చాలా భిన్నంగా ఉండేది. అనవసరమైన విషయాల గురించి ఆలోచించకుండా పుస్తకాలు చదువుకుంటూ, ధ్యానం చేసుకుంటూ గడిపేవారు. అందుకే పవన్ కళ్యాణ్ ఇప్పటికి కూడా ఓ రకమైన పవర్ కనిపిస్తూ ఉంటుందని వీరశంకర్ ఇంటర్వ్యూలో చెప్పడం విశేషం. ఈ వీడియో ప్రస్తుతం ట్విట్టర్ (ఎక్స్)లో వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కావడంతో పవన్ అభిమానులు ఈ వీడియోని ట్రెండ్ చేస్తున్నారు.

# ప్రముఖ నటుడు మృతి



తమిళ చిత్రసీమకు చెందిన ప్రముఖ కమెడియన్ ఆర్ఎస్ శివాజీ ఇకలేరు. ఆయన నేడు మృతి చెందారు. ఆయన వయసు 66 సంవత్సరాలు. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న శివాజీ నిన్న ఉదయం కన్నుమూశారు. శివాజీ తెలుగులో జగదేక వీరుడు అతిలోక సుందరి, వెయ్యి అబద్ధాలు సినిమాల్లో నటించారు. కాగా శివాజీ చివరగా కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' మూవీలో కనిపించారు. శివాజీ మృతి పట్ల కోలీవుడ్ పరిశ్రమ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. శివాజీ గొప్ప విలక్షణ నటుడే కాదు, మంచి మనిషి కూడా. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలి' అని తమిళ సినీ అభిమానులు వేడుకుంటున్నారు. మా 123తెలుగు.కామ్ తరఫున శివాజీ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోహార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

బహుజనులారా...
మేల్కొనండి...

- అల్ప సంఖ్యాకులైన అగ్రవర్ణాలు ఓటును అడుక్కుంటారు
- దయార్ధ హృదయులైన బహుజనులు వారికి ఓటేస్తారు
- అత్యధిక జనాభా గలిగిన బహుజనులు సమస్యలు తీర్చమని అగ్రవర్ణాలను అడుక్కుంటారు
- అధికారంలో ఉన్న అగ్రకుల నాయకులు వీటిని పెడచెవిన పెట్టి, ఏళ్ల కొద్దీ సమస్యలను దాటవేస్తారు
- ఇదీ మన 75 సంవత్సరాల ప్రజాస్వామ్యం

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితిని బలపరచండి
అడుక్కునే సంస్కృతిని సమాధి చెయ్యండి

డాక్టర్. కె. శివభాగ్యారావు బహుజన్, IRS-vrs
చైర్మన్ & ఫౌండర్ స్నేహ గ్రూప్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989